# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 22 అక్టోబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 264 / పేజీలు : 8 / వెల : రూ.5/-




లాభాలతో మొదలైన స్టాక్ మార్కెట్లు

## ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని జగన్ నీరుగార్చారు

బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడారు

**'ఎక్స్' వేదికగా జగన్‌పై తీవ్ర విమర్శలు**

వైఎస్ఆర్ హయాంలో కాంగ్రెస్ పార్టీ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలయింది

పేదల జీవితాల్లో వెలుగులు నింపి, ఎంతో మందిని ఇంజినీర్లు, డాక్టర్లుగా తీర్చిదిద్దిన గొప్ప పథకం

విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.3500 కోట్లు పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటు

జగన్ హయాంలో విద్యార్థుల తల్లిదండ్రులను మనోవేదనకు గురిచేశారు

దోచుకుని దాచుకోవడంపై ఉన్న శ్రద్ధ, విద్యార్థుల సంక్షేమంపై పెట్టలేదు : షర్మిల



**అమరావతి:** ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అప్పటి జగన్ ప్రభుత్వం నీరుగార్చిందని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడారని మండిపడ్డారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా జగన్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. "వైఎస్ఆర్ హయాంలో కాంగ్రెస్ పార్టీ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేశారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపి, ఎంతో మందిని

2

ఇవాళ్టి నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల

## ఫీజు చెల్లింపులు ప్రారంభం

'ఏపీ కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియ త్వరలో పునఃప్రారంభిస్తాం' డీజీపీ ద్వారకా తిరుమలరావు

అక్టోబర్ 23 నుంచి డీఈఈసెట్ వెబ్ ఆప్షన్లు ప్రారంభం

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు ఫీజు చెల్లింపులు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ విద్యాసంవత్సరం పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తాము చదువుతున్న జూనియర్ కాలేజీల్లో ప్రిన్సిపల్స్‌కు ఫీజు చెల్లించాలని ఇంటర్ బోర్డు తాజాగా ప్రకటన వెలువరించింది..



## గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరణ

తెలంగాణలో గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు కూడా నిరాకరించింది.

**దిల్లీ:** తెలంగాణ గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకునేందుకు, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టు తన మధ్యంతర ఉత్తర్వుల్లో అన్ని అంశాలూ స్పష్టంగా చెప్పిందని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లో ఉన్నప్పుడు జోక్యం చేసుకోవడం సరికాదని పేర్కొంది. ఫలితాల విడుదలకు ముందే తుది విచారణ ముగించాలని హైకోర్టుకు సూచించింది. వాదనల సందర్భంగా.. 14 ఏళ్ల తర్వాత గ్రూప్-1 పరీక్ష జరుగుతోందని అభ్యర్థుల తరపు న్యాయవాది తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో 29 తెచ్చిందని తెలిపారు. పరీక్షపై హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది చెప్పారు. ఇరువర్గాల వాదనలు విన్న సుప్రీంకోర్టు గ్రూప్-1 పరీక్ష నిలుపుదల కుదరదని తేల్చి

..2వ పేజీలో

# ఏ ప్రగతి జరగాలన్నా... పోలీసులే కీలకం



విధి నిర్వహణలో చాలా మంది పోలీసులు ప్రాణాలు విడిచి ప్రజల హృదయాల్లో త్యాగధనులుగా నిలిచారు

- ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు
- అహర్నిశలు శ్రమిస్తున్న పోలీసులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా..
- ఉమ్మడి రాష్ట్రంలో నక్సలిజాన్ని ఉక్కుపాదంతో అణచివేశారు
- ఫ్యాక్షనిజం, రౌడీల ఆట కట్టించారు
- శాంతిభద్రతలను కాపాడటంలో ఏమాత్రం రాజీలేదు
- పోలీసుల సంక్షేమం మా ప్రభుత్వం బాధ్యత
- పటిష్ఠ యంత్రాంగంగా తయారు చేయడం మా కర్తవ్యం
- రాష్ట్ర విభజన తర్వాత పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చాం
- వాహనాలతో పాటు పరికరాలు, సాంకేతిక సౌకర్యం కల్పించాం
- ఏపీ పోలీసు అంటే దేశంలోనే మోడల్‌గా తీర్చిదిద్దాలని ముందుకెళ్లాం
- 2014-2019 మధ్య రూ.600 కోట్లు ఖర్చు చేశాం
- కొత్తగా వాహనాల కోసం రూ.150కోట్లు వెచ్చించాం
- రూ.27కోట్లతో ఏపీఎఫ్ఎస్ఎల్ ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేశాం
- పోలీసు సంక్షేమానికి రూ.55 కోట్లు కేటాయించాం
- విశాఖపట్నంలో గ్రేహౌండ్స్ కోసం ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశాం
- కేంద్రం ఎప్పటికప్పుడు పోలీసు వ్యవస్థ ప్రక్షాళనకు ముందుకొస్తోంది
- అధికారంలోకి వచ్చిన 125 రోజుల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ చెల్లించాం
- తప్పు చేసిన వ్యక్తిని వెంటనే పట్టుకునే వ్యవస్థ అవసరం
- రాగద్వేషాలకు అతీతంగా పనిచేసేదే పోలీసు వ్యవస్థ..
- సర్వే రాళ్లపై బొమ్మ కోసం రూ.700 కోట్లు తగలేసిన వ్యక్తి జగన్
- సీసీ కెమెరాల కోసం మాత్రం రూ.700 కోట్లు ఇవ్వలేకపోయారు
- రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

2లో

**అన్నింటికంటే పోలీసు శాఖ అత్యంత కీలకం**



**విజయవాడ:** విధి నిర్వహణలో చాలా మంది పోలీసులు ప్రాణాలు విడిచి ప్రజల హృదయాల్లో త్యాగధనులుగా నిలిచారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్నింటికంటే పోలీసు శాఖ అత్యంత కీలకమని చెప్పారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. "ఏ ప్రగతి జరగాలన్నా పోలీసులే కీలకం. ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. అహర్నిశలు శ్రమిస్తున్న పోలీసులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఉమ్మడి రాష్ట్రంలో నక్సలిజాన్ని ఉక్కుపాదంతో అణచివేశారు. ఫ్యాక్షనిజం, రౌడీల ఆట కట్టించారు. శాంతి భద్రతలను కాపాడటంలో ఏమాత్రం రాజీలేదు. పోలీసుల సంక్షేమం మా ప్రభుత్వం బాధ్యత. పటిష్ఠ యంత్రాంగంగా తయారు చేయడం మా కర్తవ్యం. రాష్ట్ర విభజన తర్వాత పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చాం. వాహనాలతో పాటు పరికరాలు, సాంకేతిక సౌకర్యం కల్పించాం. ఏపీ పోలీసు అంటే దేశంలోనే మోడల్‌గా తీర్చిదిద్దాలని ముందుకెళ్లాం. 2014-2019 మధ్య రూ.600 కోట్లు ఖర్చు చేశాం. కొత్తగా వాహనాల కోసం రూ.150కోట్లు వెచ్చించాం. పోలీసు కార్యాలయాల మరమ్మతులు, నిర్వహణకు రూ.60కోట్లు ఖర్చుపెట్టాం. రూ.27కోట్లతో

ఇవాళ్టి నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల

## ఫీజు చెల్లింపులు ప్రారంభం..

'ఏపీ కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియ త్వరలో పునఃప్రారంభిస్తాం' డీజీపీ ద్వారకా తిరుమలరావు

అక్టోబర్ 23 నుంచి డీఈఈసెట్ వెబ్ ఆప్షన్లు ప్రారంభం...

2


శ్రద్ధాంజలి

కాలం కరిగిపోయినా...

తరిగిపోని జ్ఞాపకానివి నీవు

భౌతికంగా మానుండి దూరమైన

నీ ప్రేమానురాగాలు, అనుబంధాలు

మరచిపోలేనివి... నీ పవిత్ర ఆత్మకు

శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ...

బాధాతప్త హృదయాలతో....!



కీ॥శే॥ శ్యామల వెంకన్న గారు

మరణం:19-10-2024

ఇట్లు :


మీ కుటుంబ సభ్యులు


## 'పొంచి'..ఉన్న.. 'ముప్పు'..!!

**ఏపీ తూర్పు తీర ప్రాంతాలకు తుపాను హెచ్చరిక**

- తూర్పు తీర రాష్ట్రాలకు తుపాను ముప్పు పొంచి ఉంది
- తూర్పు మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది
- రేపు వాయుగుండంగా మారే అవకాశం ఉంది
- ఈనెల 24న వాయువ్య బంగాళాఖాతంలో తుపానుగా మారుతుంది
- ఉత్తర కోస్తా మీదుగా పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయి
- ఒడిశా వైపు సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులు వెనక్కి రావాలి
- ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
- విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడి

**విశాఖ :** తూర్పు తీర రాష్ట్రాలకు తుపాను ముప్పు పొంచి ఉంది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని, రేపు వాయుగుండంగా మారే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం ముఖ్య అధికారి కేవీఎస్ శ్రీనివాస్ తెలిపారు. ఇది పశ్చిమ బంగాల్, ఒడిశా తీరం వైపు కదులుతోందన్నారు. ఈ అల్పపీడనం ఈ నెల 24న వాయువ్య బంగాళాఖాతంలో తుపానుగా మారుతుందని, దీని ప్రభావం తో ఉత్తర కోస్తా మీదుగా పలు ప్రాంతా ల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పా రు. తుపాన్‌గా ఏర్పడిన తర్వాత ఈ నెల 24,25 తేదీల్లో కోస్తాంధ్ర ప్రాంతంలో ప్రభావం చూపుతుందన్నారు.



కాబట్టి ఒడిశా వైపు సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులు వెనక్కి రావాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఏ ప్రగతి జరగాలన్నా పోలీసులే కీలకం

**(మొదటిపేజీ తరువాయి)** ఏపీఎఫ్ఎస్ఎల్ ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేశాం. పోలీసు సంక్షేమానికి రూ.55 కోట్లు



కేటాయించాం. సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు దీటైన పోలీసు వ్యవస్థకు శ్రీకారం చుట్టాం. విశాఖపట్నంలో గ్రేహౌండ్స్ కోసం ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశాం. కేంద్రం ఎప్పటికప్పుడు పోలీసు వ్యవస్థ ప్రక్షాళనకు ముందుకొస్తోంది. ఆధునిక ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అధికారంలోకి వచ్చిన 125 రోజుల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ చెల్లించాం. దిశ పేరుతో వాహనాలకు రూ.16కోట్లు, కమ్యూనికేషన్ పరికరాల కోసం రూ.20కోట్లు పెండింగ్ పెడితే వాటినీ చెల్లించాం. తప్పు చేసిన వ్యక్తిని వెంటనే పట్టుకునే వ్యవస్థ అవసరం. గత ప్రభుత్వం కక్ష సాధింపులే పనిగా పెట్టుకుంది. రాగద్వేషాలకు అతీతంగా పనిచేసేదే పోలీసు వ్యవస్థ. సర్వే రాళ్లపై బొమ్మ కోసం రూ.700 కోట్లు తగలేసిన వ్యక్తి జగన్. సీసీ కెమెరాల కోసం మాత్రం రూ.700 కోట్లు ఇవ్వలేకపోయారు. నేరాల తీరు మారుతోంది.. పోలీసు వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలి. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలి" అని చంద్రబాబు సూచించారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని జగన్

# నీరుగార్చారు

**(మొదటిపేజీ తరువాయి)** ఇంజినీర్లు, డాక్టర్లుగా తీర్చిదిద్దిన గొప్ప పథకం అది. అలాంటి పథకాన్ని జగన్ నీరుగార్చారు. విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.3500 కోట్లు పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటు. బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడారు. జగన్ హయాంలో విద్యార్థుల తల్లిదండ్రులను మనోవేదనకు గురిచేశారు. దోచుకుని దాచుకోవడంపై ఉన్న శ్రద్ధ, విద్యార్థుల సంక్షేమంపై పెట్టలేదు" అని షర్మిల పేర్కొన్నారు. " మతాలకు అనుకూలంగా ఉండే భాజపాను వైఎస్ఆర్ వ్యతిరేకిస్తే.. జగన్ మాత్రం అదే పార్టీకి దత్తపుత్రుడిగా మారారు. కాషాయ పార్టీతో చెట్టా పట్టాలు వేసుకొని తిరిగారు. అలాంటి వాళ్లకు వైఎస్ఆర్ ఆశయాలు గుర్తు లేవు. ఆయన ఆశయాలకు జగన్ వారసుడు అవుతారని అనుకోవడం పొరపాటే. వైకాపా మహా పాపం చేసింది" అని షర్మిల వ్యాఖ్యానించారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను రిలీజ్ చేయాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందని.. వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# తిరుమలలో హెలికాప్టర్ చక్కర్లు..

ఎలా వచ్చింది?

**తిరుమలలో హెలికాప్టర్ చక్కర్లు కొట్టడం కలకలం రేపుతుంది. తిరుమలో డ్రోన్లు, హెలికాప్టర్లు ఎగరవేయవద్దని రూల్ ఉంది. హెలికాప్టర్ చక్కర్లు కొట్టడంపై భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.**

తిరుమలలో హెలికాప్టర్ చక్కర్లు కొట్టడం సంచలనంగా మారింది. వాస్తవానికి తిరుమలో డ్రోన్లు, హెలికాప్టర్లు ఎగరవేయవద్దని రూల్ ఉన్న సంగతి తెలిసిందే. అందుకే తిరుపతిలో నో ఫ్లై జోన్‌ను పోలీసులు ప్రకటించారు. ఈ నిబంధన ఉన్నా ఆకాశంలో హెలికాప్టర్ చక్కర్లు కొట్టింది. హెలికాప్టర్ చక్కర్లు కొట్టడంపై భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



ఆగమశాస్త్రానికి విరుద్ధమని భక్తులు మండిపాడున్నారు. దీంతో టీటీడీ ఆ హెలికాప్టర్ ఎలా వచ్చిందనే దానిపై ఆరా తీస్తున్నారు. ఈ విషయంపై ఏవీయేషన్ అధికారులకు టీటీడీ సమాచారం అందించారు. ఆగమశాస్త్రానికి విరుద్ధంపై వారు అధికారులతో చర్చిస్తున్నారు. ఇటీవలే తిరుపతి లడ్డూలలో జంతు కొవ్వు ఉందనే ఆరోపణల వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఆరోపణలో నిజం లేదని ట్రస్ట్ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తోసిపుచ్చింది. తిరుపతి లడ్డూ, ఎంతో గౌరవప్రదమైన ప్రసాదంగా భక్తులు భావిస్తారు. లక్షలాది మంది యాత్రికులకు చాలా కాలంగా స్వచ్ఛత, భక్తికి చిహ్నంగా లడ్డూ ఉంది. అయితే ఇటీవల వచ్చిన వాదనలు తిరుమల ఆలయంలో అమలులో ఉన్న నాణ్యత నియంత్రణ చర్యలపై భక్తుల్లో సందేహాలకు దారితీశాయి.

## ఇవాళ్టి నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల

# ఫీజు చెల్లింపులు ప్రారంభం..

### 'ఏపీ కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియ త్వరలో పునఃప్రారంభిస్తాం' డీజీపీ ద్వారకా తిరుమలరావు

### అక్టోబర్ 23 నుంచి డీఈఈసెట్ వెబ్ ఆప్షన్లు ప్రారంభం...

**ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు ఫీజు చెల్లింపులు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ విద్యాసంవత్సరం పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తాము చదువుతున్న జూనియర్ కాలేజీల్లో ప్రిన్సిపల్స్ కు ఫీజు చెల్లించాలని ఇంటర్ బోర్డు తాజాగా ప్రకటన వెలువరించింది..**

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో 2024-25 విద్యాసంవత్సరానికి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు అక్టోబరు 21 నుంచి నవంబరు 11 వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృతికా



శుక్లా ఆదేశాలు జారీ చేశారు. రూ.100 ఆలస్య రుసుముతో నవంబరు 12 నుంచి 20 వరకు ఫీజు చెల్లించొచ్చని తెలిపారు. మొదటి లేదా రెండో ఏడాది చదివే విద్యార్థులు జనరల్ థియరీ సబ్జెక్టులకు రూ. 600, సెకండ్ ఇయర్ ప్రాక్టికల్ పరీక్షలకు రూ. 275, బ్రిడ్జి కోర్సు సబ్జెక్టులకు రూ. 165 చొప్పున ఫీజు చెల్లించాలని వెల్లడించారు. మొదటి, రెండో ఏడాదికి కలిపి థియరీ పరీక్షలకు రూ. 1200 చెల్లించాలని ఆమె సూచించారు. హాజరు మినహాయింపు కోరేవారు ప్రైవేటు అభ్యర్థులుగా పరీక్షలు రాసేందుకు అవకాశం ఉంటుందని, వీరు నవంబరు 15వ తేదీలోపు రూ. 1500 ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు.

**'ఏపీ కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియ త్వరలో పునఃప్రారంభిస్తాం' డీజీపీ ద్వారకా తిరుమలరావు...** ఆంధ్రప్రదేశ్ పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమానికి డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు హాజరయ్యారు. మంగళగిరిలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో 6 వేలకు పైగా కానిస్టేబుల్ ఉద్యోగాల నియామక ప్రక్రియ గత కొంతకాలంగా నిలిచిపోయింది. దీనిపై న్యాయసలహా తీసుకుని త్వరలోనే ఈ ప్రక్రియను పునఃప్రారంభిస్తాం. దేహదారుఢ్య, శారీరక సామర్థ్య, తుది రాతపరీక్షల నిర్వహణకు సంబంధించిన ఎంపిక ప్రక్రియను మొత్తం 180 రోజుల్లోగా పూర్తి చేసేలా లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇవి కాకుండా మిగతా ఖాళీల భర్తీకి కూడా త్వరలోనే చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

**అక్టోబర్ 23 నుంచి డీఈఈసెట్ వెబ్ ఆప్షన్లు ప్రారంభం...** తెలంగాణ రాష్ట్రంలో డీఎడ్ కోర్సుల్లో చేరేందుకు అక్టోబర్ 23 నుంచి 26వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని డీఈఈసెట్ ప్రవేశాల కన్వీనర్ శ్రీనివాసాచారి ఓ ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 30న వీరికి సీట్లు కేటాయిస్తామన్నారు. అగ్నిమాపక శాఖ ఎన్‌వోసీ సమర్పించని 7 ప్రైవేట్ డీఈడీ కాలేజీలకు ఎస్‌సీఈఆర్‌టీ అధికారులు ఈ విద్యాసంవత్సరం అనుమతి నిరాకరించినట్లు ఆయన తెలిపారు.

## గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకునేందుకు

# సుప్రీంకోర్టు నిరాకరణ

**(మొదటిపేజీ తరువాయి)** చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. తీర్పు వచ్చే వరకు పరీక్షలు వాయిదా వేయాలని కోరారు. జీవో 55నే అమలు చేయాలని కోరినా సీఎం పట్టించుకోవడం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న జారీ చేసిన జీవో 29ని రద్దు చేయాలని గ్రూప్-1 అభ్యర్థులు కోరుతున్నారు. జనరల్ కేటగిరీలోని అభ్యర్థుల కంటే ఎక్కువ మార్కులు సాధించిన వారిని అన్‌రిజర్వుడుగానే పరిగణిస్తుండటం వల్ల దివ్యాంగ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందన్నారు. వారికంటే ఎక్కువ



మార్కులు వచ్చినా.. రిజర్వేషన్ కేటగిరీగానే పరిగణించి 1:50 కింద అభ్యర్థులను మెయిన్స్‌కు పిలవాలని కోరుతున్నారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించిన వివాదం నేపథ్యంలో గ్రూప్-1 పరీక్షలు నిలిపి వేయాలని కొందరు అభ్యర్థులు కోరగా.. హైకోర్టు నిరాకరించింది. నోటిఫికేషన్ రద్దు చేయాలన్న అభ్యర్థనను తిరస్కరించిన ఉన్నత న్యాయస్థానం.. నియామకాలు తుది తీర్పునకు లోబడి ఉంటాయని విచారణ వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# 'నువ్వు మాకు రాజు కాదు'..

### ఆస్ట్రేలియా పార్లమెంట్‌లో బ్రిటన్ రాజుకు షాక్..

**బ్రిటన్ రాజుకు ఆస్ట్రేలియా పార్లమెంట్‌లో అవమానం జరిగింది. ఆయన తమ రాజే కాదంటూ ఓ సెనెటర్ పెద్దపెద్దగా నినాదాలు వేశారు.**

బ్రిటన్ రాజు కింగ్ ఛార్లెస్-3కు ఆస్ట్రేలియా పార్లమెంట్‌లో షాక్ ఎదురైంది. ఆ దేశానికి అధికారికంగా పాలకుడైన ఆయన సోమవారం పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించారు.




ఆయన మాట్లాడటం పూర్తయిన వెంటనే స్థానిక ఆదివాసీ సెనెటర్ లిడియా థోర్పే రాచరికానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. "మా భూమిని తిరిగి ఇచ్చేయండి. మా నుంచి దోచుకొన్నవి మొత్తం వాపస్ ఇవ్వండి. ఇది మీ భూమి కాదు.. మీరు మా రాజూ కాదు. ఆస్ట్రేలియా ఆదివాసీలపై ఐరోపా వలసదారులు నరమేధానికి పాల్పడ్డారు" అని ఆమె దాదాపు నిమిషం పాటు పెద్దపెద్దగా కేకలు వేశారు. వలస విధానాన్ని థోర్పే ఎప్పుడూ వ్యతిరేకిస్తారని పేరుంది. 2022లో థోర్పే ప్రమాణ స్వీకార సమయంలో కూడా వలస రాజ్యపాలకురాలంటూ క్వీన్ ఎలిజిబెత్-2ను అభివర్ణిస్తూ ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో నాటి ఛాంబర్ ప్రెసిడెంట్ సు లిన్స్ ఆమెను ఉద్దేశించి "సెనెటర్ థోర్పే.. మీరు ప్రమాణస్వీకారం కార్డులో ప్రచురించిన అంశాన్ని మాత్రమే చదవాలి" అని సరిచేశారు. ఆస్ట్రేలియా రాణి హోదా నుంచి క్వీన్ ఎలిజిబెత్-2ను తప్పించి.. పార్లమెంట్ సభ్యులు ఎన్నుకొన్నవారిని నియమించేలా 1999లో ఓటింగ్ జరిగింది. నాడు స్వల్ప మెజార్టీతో ఈ తీర్మానం వీగిపోయింది. మరోవైపు దేశంలో ఆదివాసీ కన్సల్టేటివ్ అసెంబ్లీ ఏర్పాటుకు తీర్మానాన్ని కూడా 2023లో పార్లమెంట్ భారీ మెజార్టీతో తిరస్కరించింది. ఆస్ట్రేలియా దాదాపు 100 ఏళ్లకు పైగా బ్రిటన్ వలస రాజ్యంగా ఉంది. ఈ సమయంలో వేలమంది ఆదివాసీ ఆస్ట్రేలియన్లు హత్యలకు గురయ్యారు. ఆ తర్వాత 1901లో ఆ దేశం అప్రకటిత స్వాతంత్ర్యం సాధించింది. కానీ, పూర్తిస్థాయి రిపబ్లిక్‌గా ఏర్పడలేదు. ప్రస్తుతం దానికి కింగ్‌ఛార్లెస్-2 రాజుగా వ్యవహరిస్తున్నారు. ఆయన తాజాగా ఆస్ట్రేలియా, సమవో దేశాల్లో తొమ్మిది రోజుల పర్యటన మొదలుపెట్టారు.

# పాపం ఎన్ని చూసి ఉంటే ఇలా చేస్తాడు..

### క్యాబ్ డ్రైవర్ గమ్మత్తైన కండిషన్..

**ఓ క్యాబ్ డ్రైవర్ తన క్యాబ్‌లో విన్నూత్నంగా ఓ పోస్టర్‌ను పెట్టాడు. ముఖ్యంగా అది యువ ప్రేమ జంటలను ఉద్దేశించి పెట్టినట్లు కనిపిస్తుంది. ప్రస్తుతం దానికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ మారాయి. ఇంతకీ అందులో ఏముంది? అంతా వైరల్ అవ్వడానికి అందులో క్యాబ్ డ్రైవర్ ఏం పెట్టాడో తెలుసా?**

మనం రోజు సోషల్ మీడియాలో ఆశ్చర్యకరమైన వార్తలు చూస్తూనే ఉంటాం.. సోషల్ మీడియా పుణ్యమా అని ఎక్కడ ఏమి జరిగినా అది క్షణాల్లో వైరల్‌గా మారుతుంది. ఆ





వీడియోల్లో కొన్ని మనకు నవ్వు తెప్పిస్తే మరికొన్ని షాక్‌కి గురిచేస్తాయి. తాజాగా అలాంటి ఓ సంఘటనే జరిగింది. అది ఓ క్యాబ్ డ్రైవర్ తన క్యాబ్‌లో విన్నూతంగా ఓ పోస్టర్‌ను పెట్టాడు. ప్రస్తుతం దానికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ మారాయి. హైదరాబాద్‌లో ఓ క్యాబ్ డ్రైవర్ తన కారులో ఓ పోస్టర్‌ను ఏర్పాటు చేశాడు. అందులో వార్నింగ్.. నో రొమాన్స్.. ఇది క్యాబ్.. ఇది ప్రైవేట్ ప్లేస్ లేదా ఓయో కాదు.. దయ చేసి డిస్టెన్స్ మెయిన్‌టెయిన్ చేస్తూ సైలెంట్‌గా కూర్చోగలరు" అని పోస్టర్లో పేర్కొన్నాడు. ఈ పోస్టర్ వెనుక సీట్లో కూర్చునే వారికి క్లియర్‌గా కనబడేలా ఏర్పాటు చేశాడు. దాన్ని క్యాబ్‌లో ప్రయాణించిన ఓ వ్యక్తి ఫోటో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా అది క్షణాల్లో వైరల్‌గా మారింది. ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు రకరకలుగా స్పందిస్తున్నారు. ఎన్ని చూశాడో%‌% భరించలేక ఇలా వార్నింగ్ ఇచ్చాడని ఒక్క నెటిజన్ కామెంట్ చేశాడు. అంటే, క్యాబ్లో కూడా రొమాన్స్ చేస్తున్నారా అని మరో వ్యక్తి కామెంట్ చేశాడు. నాకు తెలియదండి బాబు, నేను ఈ ఊరికి కొత్త! ఇంకో నెటిజన్ కామెంట్ చేశాడు.

# నేటితో ముగుస్తున్న టెట్ ఆన్‌లైన్ పరీక్షలు..

### వెబ్‌సైట్లో ప్రిలిమినరీ 'కీ' విడుదల

**టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) జులై 2024 పరీక్షల ఆన్సర్ కీలు విడుదలయ్యాయి. అక్టోబర్ 3వ తేదీన ప్రారంభమైన ఈ పరీక్షలు అక్టోబర్ 21వ తేదీతో ముగుస్తున్నాయి. తుది ఆన్సర్ మరో వారంలో విడుదల చేస్తారు..**

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) జులై 2024 పరీక్షలు నేటితో ముగియనున్నాయి. ఇప్పటి వరకు పూర్తైన అన్ని సబ్జెక్ట్ పరీక్షల ప్రాథమిక ఆన్సర్ కీలను




విద్యాశాఖ విడుదల చేసింది. ఈ మేరకు అక్టోబర్ 3 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన అన్ని పరీక్షల ప్రశ్నపత్రాలు, ప్రిలిమినరీ 'కీ'లతో పాటు రెస్పాన్స్ షీట్లను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. ఈ మేరకు ఓ ప్రకటనలో తెలిసింది. అక్టోబర్ 3వ తేదీన ప్రారంభమైన టెట్ పరీక్షలు అక్టోబర్ 21వ తేదీతో ముగుస్తున్నాయి. . రోజుకు రెండు సెషన్ల చొప్పున జరిగిన ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 4,27,300 మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్ష ముగిసిన ఒక రోజు తర్వాత ఆయా సబ్జెక్ట్ పరీక్షల ప్రశ్నాపత్రం, ఆన్సర్ కీ, రెస్పాన్స్‌షీట్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇక ఆన్సర్ కీలపై అభ్యంతరాల స్వీకరణ కూడా చేపట్టారు. పేపర్ 2ఎ మ్యాథ్స్ అండ్ సైన్స్ పరీక్ష ప్రిలిమినరీ 'కీ'లపై అభ్యంతరాలను అక్టోబర్ 21వ తేదీతో ముగియనున్నాయి. ఈ రోజు జరిగిన పరీక్షకు మరో 5 రోజుల వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) పద్ధతిలో నిర్వహించిన టెట్ పరీక్షల తుది ఆన్సర్ కీ అక్టోబర్ 27వ తేదీన విడుదల అవుతుంది. నవంబర్ 2న ఫలితాలను ప్రకటిస్తారు. టెట్ ఫలితాలు ప్రకటించిన మరుసటి రోజే అంటే నవంబర్ 3వ తేదీన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తారు.

**గెస్ట్ లెక్చరర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం.. చివరి తేదీ ఇదే**

ఆంధ్రప్రదేశ్‌లోని భీమునిపట్నం మున్సిపాలిటీలో ఉన్న తగరపువలస ప్రభుత్వ గెస్ట్ లెక్చరర్స్ ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ జి శ్రీనివాసులు ప్రకటన వెలువరించారు. ఇంగ్లిషు, కంప్యూటరు, హిస్టరీ, వృక్ష, జంతుశాస్త్రాలకు సంబంధించి ఇంగ్లిష్ మీడియంలో బోధించేందుకు గెస్ట్ లెక్చరర్ల కోసం ప్రకటన విడుదల చేశారు. ఆయా సబ్జెక్టుల్లో 55 శాతం ఆపై మార్కులతో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులు. అలాగే ఏపీ సెట్ లేదా యూజీసీ నెట్ లేదా పీహెచ్‌డీ పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుంది. బోధనానుభవం, కంప్యూటరు పరిజ్ఞానం కలిగిన వారికి ప్రాధాన్యం ఉంటుంది. ఇంటర్వ్యూ ద్వారా తుది ఎంపిక ఉంటుంది. చిట్టివలస హైస్కూలు సమీప కళాశాల ప్రాంగణంలో అక్టోబర్ 23వ తేదీ ఉదయం 10 గంటలకు ఇంగ్లిష్, హిస్టరీలకు, 25వ తేదీ కంప్యూటర్ సైన్సు, వృక్ష, జంతుశాస్త్రాల సబ్జెక్టుల వారికి ఇంటర్వ్యూలు ఉంటాయి. ఇతర వివరాలకు 89788 83125 నంబరుకు ఫోనులో సంప్రదించవచ్చు.

### జిల్లా ఎస్ పి ని మర్యాద పూర్వకంగా కలిసిన

## ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ మరియు జర్నలిస్ట్ నాయకులు

**హిందూపురం అక్టోబర్ 21సూర్య న్యూస్** జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ వి.రత్న ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్ర ప్రదేశ్ ఎడిటర్స్ %ఆ% జర్నలిస్ట్




యూనియన్ నాయకులు ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్ట్ లు ఎదురుకొంటున్న సమస్యల ను ప్రస్తుతం అధికారం లో ఉన్న ప్రభుత్వం దృష్టి కి తీసుకోనిపోయి వారి సమస్యలు పరిష్కారం చూపుతాం అన్నారు.వారికీ ఎలాంటి సమస్యలుఉన్న తమ దృష్టికి తీసుకునిరావాలెనని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు కొట్లపల్లి బాబా, జిల్లా అధ్యక్షుడు మకాన్‌దార్ ఇమ్రాన్ అలీ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రా నాయక్, జిల్లా కార్యదర్శి శెక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల పై అవగాహన

**కొవ్వూరు అక్టోబర్ 21 సూర్య న్యూస్ :** టిడిపి పార్టీ కేంద్ర కార్యాలయ ఆదేశాల ప్రకారం సోమవారం ఉదయం 10.00 గంటలకు నిర్వహించిన కార్యక్రమంలో మార్చి'2025 వ



నెలలో జరుగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కొవ్వూరు తెలుగు దేశం పార్టీ కార్యాలయం లో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు అధ్యక్షత లోఎమ్మెల్సీఎన్నికల అవగాహనా సమావేశం జరిగింది ఈ కార్యక్రమం లో కొవ్వూరు నియోజకవర్గ అబ్జర్వర్ గొర్రెల శ్రీధర్ ఎమ్మెల్సీ ,చిరంజీవి మరియు ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ మరియు ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ , జొన్నలగడ్డ సుబ్బారాయచౌదరి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భముగా ఎమ్మెల్యే మరియు ఎమ్మెల్సీ అయిన చిరంజీవి, గ్రాడ్యుయేట్ఎమ్మెల్సీ ఎన్నికల పై అవగాహన సదస్సు మరియు గ్రాడ్యుయేట్ ఓటు నమోదు గురించిన వివరాలు తెలియచేశారు.ఈ కార్యక్రమం లో ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు మరియు కూటమి మండల, గ్రామ కమిటీ అధ్యక్షులు,క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు పాల్గొన్నారు .

### ఈ నెల 26న జరిగే మాదిగ సమ్మేళనాన్ని

## జయప్రదం చేయండి

**మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గద్దల నాగేశ్వరరావు**

**ఆశ్వాపురం అక్టోబర్ 21 సూర్య న్యూస్:** ఈ నెల 26న జరిగే మాదిగ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గద్దల నాగేశ్వరరావు



సోమవారం ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఏకసభ్య న్యాయ కమిషన్ ఏర్పాటును స్వాగతిస్తున్నామని మాదిగల 30 ఏండ్ల కల నెరవేరే సమయం వచ్చిందని అందుకు రాష్ట్ర ప్రభుత్వానికి మాదిగలు అండగా నిలబడాలని సూచించారు. కొంతమంది నాయకులు వ్యక్తిగత లాభాల కోసం జాతి ప్రయోజనాలను పణంగా పెట్టకూడదని హితవు పలికారు. డాక్టర్ పిడిమర్తి రవి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా మాదిగ సమ్మేళనాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఈనెల 26 న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి మాదిగ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి డా.పిడమర్తి రవి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలియజేశారు. మాదిగ జాతి బిడ్డలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైంది

**సాక్షాత్తు రాష్ట్ర సీఎం చంద్రబాబు సొంత నియోజకవర్గంలో మహిళలకు రక్షణ లేదు**

**- ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**

**కర్నూలు బ్యూరో అక్టోబర్ 21 సూర్య న్యూస్:** రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందని అంతేకాకుండా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గంలోనే మహిళలకు రక్షణ లేకుండా పోయిందని కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం



ఎమ్మెల్యే విరుపాక్షి తెదేపా ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆలూరు నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు అయి 150 రోజులు కావస్తుందని అంతలోనే తెదేపా నాయకుల ఆక్రందనలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని ఆయన తెలిపారు.ఇందులో భాగంగానే మహిళలకు పెన్షన్, ఇల్లు కావాలంటే టీడీపీ నాయకులు దగ్గర పడుకోవాల్సిన దుస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని ఎద్దేవ చేశారు. ఇందుకు నిదర్శనంగా సోషల్ మీడియా మాధ్యమంలో తెదేపా నాయకుల వీడియో హల్చల్ చేస్తోందని అన్నారు.రాష్ట్రంలో దుర్మార్గపు పాలన కొనసాగుతోందని ఎమ్మెల్యే విరుపాక్షి ప్రభుత్వంపై మండిపడ్డారు.రోజుకో చోట మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నా మహిళా హోమ్ మంత్రి మాత్రం కళ్ళు మూసుకొని కూర్చున్నారని దీనికి సమాధానం చెప్పాలని అన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి పై నానా రాదంతం చేసిన హోం మంత్రి అనిత ఇప్పుడు ప్రజలకు ఎలాంటి సంకేతాలను ఇస్తున్నారో తెలియజేయాలన్నారు.జగన్మోహన్ రెడ్డి మహిళలకు రక్షణ గా దిశ యాప్ తేవడంతో అప్పట్లో అఘాయిత్యాలు చేయాలంటేనే దిశ ద్వారా బయపడేవారనీ,దిశ యాప్ జగన్మోహన్ రెడ్డి యాప్ కాదు.అలాంటి దిశ నే తీసేయడం తో భయం లేకుండ పోయిందనీ అన్నారు.రోజు కొక చోట మానభంగాలు జరుగుతున్నాయనీ, మహిళలకు రక్షణగా నేనున్నా అన్న పవన్ నేడు ఎక్కడ ఉన్నారనీ,నేడు మహిళలపై మానబంగాలు జరుగుతున్నా ఏమి మాట్లాడలేకపోతున్నారనీ పవన్ పై సెటైర్లు వేశారు. అంతేకాకుండా రాష్ట్రం మొత్తం మీద ఇప్పటిదాకా అనేక చోట్ల మహిళలపై అఘాయిత్యాలు జరిగాయని వీటిపై ప్రభుత్వం మౌనం వీడి దిశా యాప్ ను వెంటనే తిరిగి పరిగణనలోనికి తీసుకోరావాలని అన్నారు. ఈ మధ్యకాలంలోనే ఆలూరు నియోజకవర్గానికి చేరువలో నగరూరులో ఓ ఇంటర్ విద్యార్థినిపై ప్రేమోన్మాది ఘాతుకం చేసి విద్యార్థిని మరణానికి కారణమయ్యాడని అలాంటి వారిని శిక్షించడానికి తీసుకువచ్చిన దిశ యాప్ ను నిర్వీర్యం చేయటం వల్లే ఇలాంటి అఘాయిత్యాలు రాష్ట్రంలో ఎక్కువయ్యాయని వెంటనే దిశ యాప్ ను రాజకీయంగా కాకుండా ప్రజా శ్రేయస్సు కోసం ఆలోచన చేసి దాన్ని తిరిగి ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గం వైకాపా నేతలు హోల్లుంద జడ్పిటిసి బావ శేషప్ప, లోకనాథ్,జె.వీరేష్, అరికేర వీరేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

**యాడికి అక్టోబర్ 21 సూర్య న్యూస్:** మండలంలోని రాయలచెరువులో లయన్స్ మరియు లియో క్లబ్ ఆధ్వర్యంలో







బత్తలపల్లి అర్డిటి వారి సహకారంతో మెగా రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేయటం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాడిపత్రి డిఎస్పీ రామకృష్ణ , యాడికి సిఐ ఈరన్న హాజరయ్యారు. ముందుగా డిఎస్పీ రామకృష్ణ మరియు సిఐ ఈరన్న జ్యోతి ప్రజ్వలన చేసి విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు నివాళులు అర్పించారు. అనంతరం డిఎస్పీ రామకృష్ణ మాట్లాడుతూ ఇంత చిన్న గ్రామంలో ఇంత పెద్ద కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ మరియు లియో క్లబ్ సభ్యులకు ధన్యవాదాములు అని, 1959 అక్టోబర్ 21వ తేదీన భారత్, చైనా సరిహద్దు ప్రాంతమైన సియాచిన్ లోకి చైనా బలగాలు అక్రమంగా ప్రవేశించడంతో అక్కడ విధినిర్వహణలో ఉన్న 21 మంది సిఆర్పిఎఫ్ పోలీసులు, చైనా బలగాలతో విరోచితంగా పోరాటం చేసి మన భూభాగంలోకి ప్రవేశించకుండా యుద్ధం చేసి పదిమంది పోలీసులు అందులో వీరమరణం పొందడం జరిగినది.అప్పటి నుండి ప్రతి సంవత్సరం వారి త్యాగానికి గుర్తుగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామని వివరించారు. ఒక వ్యక్తి ఐదు నిమిషాలు వెచ్చించి ఇచ్చే రక్త దానం వలన మరొక వ్యక్తి నిండు జీవితం అని, ఎంతోమంది సరైన సమయంలో రక్తం అందక చనిపోతున్నారని అలాంటి వారి కోసము ఆర్డిటి వారి సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు మరొక్కసారి క్లబ్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.సిఐ ఈరన్న మాట్లాడుతూ రాయలచెరువు లయన్స్ క్లబ్ సభ్యులు 18 సంవత్సరాల నుండి పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఇంత ఘనంగా నిర్వహిస్తున్నందుకు సభ్యులందరికీ కృతజ్ఞతలని, మీరు చేసే ప్రతి సేవా కార్యక్రమానికి మా పోలీస్ వారు నుండి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా సూర్యనారాయణ మాట్లాడుతూ దేశ ప్రజలందరూ పడుకొని ఉంటే, మేల్కొని మనకు రక్షణ కల్పించే వారే పోలీస్ అని, మనకు కష్టం వస్తే ముందుగా గుర్తు వచ్చే పేరు పోలీస్ వారిని అలాంటి పోలీసులని గౌరవించడం మన అందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 65 మంది సభ్యులు రక్తదానం చేయడం జరిగినది.రక్తదానం చేసిన సభ్యులకు డిఎస్పి అలాగే సిఐ చేతులమీదుగా ప్రశంసా పత్రము అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో లయన్ రవికుమార్ రెడ్డి, రవి ప్రసాద్, సత్యనారాయ, ఇస్మాయిల్, రామ్మోహన్ రెడ్డి,కూచి సూర్యనారాయణ, కత్తి రమేష్, శేషానంద రెడ్డి,మురళీకృష్ణ అల్లా బకాష్,రాజశేఖర్,ప్రసాద్, వికాస్ స్కూల్ రామకృష్ణ, నిదనాడు రామకృష్ణ,లియో అధ్యక్షులు మంజునాథ, ప్రవీణ్ గ్రామ పెద్దలు రామ్మోహన్ రెడ్డి,హరి, చందన రామాంజనేయులు, రంగనాథ్, సంజు, లయన్స్ & లియో సభ్యులు ఆర్డిటి సిబ్బంది కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆదర్శం

**రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీలకు ఉచిత న్యాయ సహాయం**

**శ్రీశైలానికి చెందిన లాయర్ మహేష్ మునిపాటి**





**విజయవాడ అక్టోబర్ 21సూర్య న్యూస్** రాష్ట్రంలో ఉన్న ఎస్సీ,ఎస్టీలకు ఉచితంగా న్యాయ సహాయం అందిస్తానని శ్రీశైలానికి చెందిన లాయర్ మహేష్ మునిపాటి అన్నారు.ఏపీ బార్ కౌన్సిల్లో లాయర్గా తన పేరు నమోదు చేసుకున్న సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడారు.దళితులకు ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తూ న్యాయ సహాయాన్ని అందిస్తానని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తనకు ఆదర్శమన్నారు.ఈ సందర్భంగా సీనియర్ రిపోర్టర్ విజయ్ రాయల్,ప్రజా సంఘాలు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ మహేశ్కు అభినందనలు తెలిపారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమం

**పోలీస్ అమరవీరుల కుటుంబాలకు కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆర్థిక సహాయం**

**మిర్యాలగూడ అక్టోబర్ 21సూర్య న్యూస్ :** నల్గొండజిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ





దినోత్సవం కార్యక్రమంలో ఆర్ అండ్ బి,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని స్మరించుకుంటూ పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో సైనికులు దేశానికి రక్షనగా నిలబడితే పోలీస్ వారు దేశంలోని ప్రజలకు రక్షణగా నిలబడతారు.పోలీస్ జీవితమంగా త్యాగాలతో నిండిపోయిఉంటుంది. ప్రజలకోసంసమాజం కోసం తమ కుటుంబాలను వీడి నిత్యం పోరాడుతుంటారు.అలాంటి పోలీస్ అమరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించడం చాలా గర్వంగా ఉంది..పోలీస్ సిబ్బందికి అలాగే అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అన్నారు. అనంతరం పోలీస్ అమరవీరుల కుటుంబాలకు కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలీస్ ఉన్నత అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం ఉంటే ఎవరికైనా పని చేస్తా

**నిబంధనలకు విరుద్ధంగా ప్రవహిస్తే తాటతీస్తా: సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్**

**పామిడి అక్టోబర్ 21 సూర్య న్యూస్** పట్టణం లో ఉన్నటువంటి ఎవరైనా పోలీస్ స్టేషన్కు వచ్చి న్యాయం ఉంటే పార్టీలకతీతంగా పనిచేసే అందరికీ న్యాయం చేస్తానని ఇన్స్పెక్టర్



యుగంధర్ సూర్య న్యూస్ తో మాట్లాడుతూ అవినీతికి తావు లేకుండా గతంలో నేను ఎక్కడ పని చేసినా న్యాయం కోసం పోరాడి పేదవారికి పనిచేశాను కాబట్టే ఇప్పటికి కూడా ఎక్కడో ఉన్న ప్రజలు రైతులు వ్యాపారస్తులు మనస్ఫూర్తిగా మాట్లాడుతున్నారంటే ఎవరైనా న్యాయం చేస్తే అందరికీ మంచి చేసి ఉంటేనే వారి గుండెల్లో చిరకాలం గుర్తు ఉంటాము అసాంఘిక కార్యకలాపాలు చేపట్టి చట్టానికి విరుద్ధంగా నుంచి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ఏ పార్టీ నాయకులైనా కార్యకర్తలైన పెట్టే ప్రసక్తే లేదు ఎన్నో ఇబ్బందులు పడుతుంటేనే పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదులు చేస్తారు వారికి ఇబ్బందులు ఉన్నవారు ఎవరైనా అయినా సమస్య ఉందని నా దృష్టికి ప్రజల కోసం నిరంతరం పనిచేస్తాను ఎక్కడ కూడా డబ్బుకు గాని లంచాలు గానీ తీసుకునే ప్రసక్తే ఉండదు లేనిపోని ఆరోపణలు చేస్తే ఇది వారిని ఉపేక్షించలేదు ఏది ఏమైనా నిరంతరం న్యాయం కోసం పోరాడి పామిడి పట్టణం మండలంలో ఎవరైనా అసాంఘికలాపాలు చేపడితే నా దగ్గరికి వస్తే న్యాయం చేస్తానని తెలియజేశారు.

### తల్లిదండ్రులు లేని పిల్లలకు అండగా నిలుస్తున్న

## గ్రామలా ప్రజానీకం

**పత్తికొండ అక్టోబర్ 21 సూర్య న్యూస్** నిన్నటి రోజు తుప్పటి లక్ష్మి హఠాత్ గా మరణించడంతో ముగ్గురు పిల్లలు అనాధలు గా అయినటువంటి పిల్లలకు అండగా నిలుస్తున్న చుట్టుపక్కల గ్రామాలు పత్తికొండ మండలం చందోలి గ్రామం వెంకటేశ్వర రెడ్డి



5000, గోవర్ధన్ రెడ్డి 5000, డి రంగస్వామి 2,500, పెద్దహుల్తి గ్రామానికి చెందిన %వఇ మీూా% శ్రీదేవమ్మ సైన్యం 6000, శ్రీకృష్ణ యూత్ 6000, హైదరాబాద్ రాజప్ప టీం 10,000 చందోలి గ్రామ సచివాలయం అధికారులు 6000 రూపాయలు అనాధ అయినటువంటి పిల్లలకు సహాయం అందించి అండగా నిలిచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి ఈ విధంగానే స్పందించాలని ఈ చిన్నారులకు అండగా నిలిచాలని తల్లిదండ్రులు లేని లోటు తీర్చాలని ఈ అనాధ పిల్లలకు సహాయం అందించే వాళ్ళు 9949081540 ఈ నెంబర్ ద్వారా సమాచారం తీసుకుని గ్రామానికి వచ్చి చిన్నారులకు ఆర్థికంగా అన్ని విధాలుగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు.

# రైతులకు దిక్సూచిగా పొలంబడి

**దేవనకొండ (రూరల్), అక్టోబర్ 21సూర్య న్యూస్** రైతులకు దిక్సూచీగా పొలంబడి కార్యక్రమం నిలుస్తుందని మేలైన పద్ధతుల ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సురేష్ బాబు అన్నారు.మండల పరిధిలోని ఐరన్ బండ గ్రామం పొలంబడి కార్యక్రమం సోమవారం రోజు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ వేరు శనగ పంటలో పొలంబడి కార్యక్రమం ఫీల్డ్ నిర్వహించారు. పంట విత్తే ముందు విత్తన శుద్ధి చేసుకోవాలని అలాగే 15 సార్లకు వేరుశనకు ఒక్క కంది సార్లు వేసుకోవాలని అలాగే అక్కడక్కడ బంతిపూలు వేసుకోవాలని వారు సూచించారు. అలాగే విత్తన శుద్ధికి ట్రైకోడెర్మా విరిడి 50 కిలో విత్తనాలకు కేజీ చొప్పున విత్తన శుద్ధి తెగులు రాకుండా సాఫ్ కూడా విత్తని శుద్ధి చేసుకోవాలి. 20 రోజుల పంట కాలంలో వేప నూనె 2.5 %మీ% లీటర్ వాట్ కి కలుపుకొని మరియు ఆసేపేట్ 2.5 గ్రాముల ఒక్క వాటర్ కి



కలుపుకొని స్ప్రే చేయాలి. వేరుశనగ పంటలో విత్తిన 35 రోజుల తర్వాత ఎకరాకు 100 కిలోల జిప్సం పంట పైన చల్లుకోవలెను ఈ విధంగా చేసి ఎక్కువ కాయ బాగా ఊరతుంది దిగుబడి ఎక్కువ వస్తుంది వస్తుంది అని వారు అన్నారు. వేరుశనగ పంటలో పురుగు ఎక్కువగా ఉన్నప్పుడు ఆకుపచ్చ పురుగు మరియు లద్దపురుగు ఎక్కువగా వస్తుంది అందువలన దాని నివారణకు క్లోరో పెరి పాస్ 2.5%ఎత్రీ% మరియు మోనోపాస్ 2.0 ఒక లీటర్ వాట్ కలుపుకొని స్ప్రే చేస్తే పురుగు ఉధృతి తగ్గుతుంది ఈ విధంగా పంటలో సస్యరక్షణ పద్దుల పాటిస్తే మరియు సేంద్రియులు ఎరువులు ఎక్కువగా వాడుకోవాలి ఈ విధంగా చేస్తే వేరుశనగలు పంట లోఎక్కువ దిగుబడి తీయవచ్చును అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సురేష్ బాబు, మరియు సీడు విత్తన ఉత్పత్తి అధికారి చైతన్య కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి వీ రంగన్న, వి ఏ ఏ నరసప్ప,రంగస్వామి మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 22 అక్టోబర్, 2024

### ఎమ్మెల్యే సుజన చౌదరి ఆదేశాలతో

## సైడ్ డ్రెయిన్ పనుల ప్రారంభం

**విజయవాడ అక్టోబర్ 21 సూర్య న్యూస్** 49వ డివిజన్ పరిధిలోని పెనుమాక దేవదాసు వీధిలో బిజెపి కార్పొరేటర్ బుల్లా విజయ్ స్థానిక మహిళలతో కలిసి సోమవారం సైడ్ డ్రెయిన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) ఆదేశాల మేరకు నాలుగున్నర లక్షల వ్యయంతో పెనుమాక దేవదాసు వీధిలోని సైడ్ డ్రైన్లకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. సైడ్ డ్రెయిన్ల నిర్మాణ పనులలో నాణ్యత, ప్రమాణాలు పాటించి పనులను సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే సుజనా ఆదేశించారన్నారు. నియోజకవర్గ సమస్యలను పరిష్కరించడానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి కృషి చేస్తున్నారని తెలిపారు.కార్యక్రమంలో ఏ ఈ ప్రసాద్, కూటమి నేతలు బడుగు వెంకన్న, కొమర కిరణ్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.



## బస్సు సౌకర్యం కల్పించాలి

### టిడిపి యువ నాయకుడు శాంతి కుమార్

**దేవనకొండ అక్టోబర్ 21 సూర్య న్యూస్:** దేవనకొండ నుంచి ఆదోనికి బస్సు సౌకర్యం కల్పించాలని ఏపీఆర్టిసి రీజనల్ మేనేజర్ నాగరాజుకి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా శాంతి మాట్లాడుతూ మండలంలో 44 గ్రామాలు ఉన్నాయి.ఇక్కడ హంద్రీ నీవా ప్రాజెక్టు ద్వారా సుమారు 40 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఇక్కడ రైతులు ఎక్కువగా పత్తి, వేరుశనగ పంట సాగుచేస్తున్నారు.పంట అమ్మడం కోసం ఆదోని వ్యవసాయ మార్కెట్ కు అధిక సంఖ్యలో రైతులు వెళ్తుంటారు, అదేవిదంగా వ్యాపార అవసరాల నిమిత్తం ప్రజలు మరియు రైతులు పంట తో పాటు రైతులు కూడా ఆటోలో వెళ్తున్నారు.మండలానికి ఆదోని నుంచి సరైన బస్ సౌకర్యం లేక రైతులు అమ్ముకున్న పంట సొమ్మును భయం గుప్పెట్లో పెట్టుకొని వస్తున్నారు అని అన్నారు.ఆటోలు క్రింద పడి గాయాల పాలవుతున్నారు తమరు దయవుంచి దేవనకొండ నుంచి ఆస్పరి మీదుగా ఆదోని కి ప్రతి రోజు అప్ అండ్ డౌన్ బస్ సౌకర్యం ఏర్పాటు చేస్తే రైతులకు మరియు మండల ప్రజలకు మేలు జరుగుతుంది అని కోరారు.




### గ్రామ గ్రామాన అభివృద్ధి పనులతో

## పల్లె పండుగ వారోత్సవాలు

### పిఎసిఎస్ లో ధాన్యం కొనుగోలు ప్రారంభం

### రాష్ట్ర గోకుల్ మిషన్ సౌజన్యంతో ఆడ దూడల ఉత్పత్తి కేంద్రం ప్రారంభం

**పెదపూడి అక్టోబర్21 సూర్య న్యూస్:** కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం లోని పలు గ్రామాలలో పల్లె పండుగ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి హాజరయ్యారు పెదపూడి వెంద్రా సంపర పైన గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన గావించారు అంతేకాకుండా సంపర గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో ఆడదూడల పథకాన్ని మరియు ఉచిత గర్భకోస వ్యాధుల నివారణ కేంద్రాన్ని పెదపూడి పి రైతు సేవ కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అక్టోబర్ 14 నుండి 20 వరకు "పల్లె పండుగ" వారోత్సవాలు అనపర్తి నియోజకవర్గానికి సంబంధించి దాదాపుగా 14 కోట్ల రూపాయలతో మంజూరయ్యాయని అందులో పెదపూడి మండలం సంబంధించి 3.49 కొట్లు రూపాయలతో సీసీ రోడ్ల అభివృద్ధికి నిధులు తీసుకురావడం జరిగిందని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి గాలికి వదిలేసారని మళ్లీ కూటమి ప్రభుత్వం రావడంతో గ్రామాల అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లు మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలు మొదలుపెట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి మండల ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



### ప్రజల సమస్యలను రీ ఓపెన్ కాకుండా

## నాణ్యతతో పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు అక్టోబరు 21 సూర్య న్యూస్** ప్రజల సమస్యలను రీ ఓపెన్ కాకుండా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 36 అర్జీలు రీ ఓపెన్ అయ్యాయని, అర్జీలు రీ ఓపెన్ కాకుండా ప్రజలు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు..రీ ఓపెన్ అయిన దరఖాస్తులను సంబంధిత శాఖల పై అధికారులు పరిశీలించి వారి ఎండార్స్మెంట్ ను అప్లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు. సిఎం కార్యాలయం నుండి వచ్చిన దరఖాస్తులు 30 పెండింగ్ ఉన్నాయని, ఈ సమస్యలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు..ఎప్పటికప్పుడు వచ్చిన పిటిషన్లను ఓపెన్ చేసి, నిర్దేశించిన గడువుకు ముందే సమస్యలను పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ చిరంజీవి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.





### శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో

# అమరవీరుల త్యాగాలు మరువలేనివి

### జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ , జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, కేతన్ గార్గ్

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 21సూర్య న్యూస్:** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా, తూర్పుగోదావరి జిల్లా పోలీసు కార్యాలయంలో వద్ద ఏర్పాటు చేయబడిన అమరవీరుల స్థూపం వద్ద జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ1959లో, లద్దాఖ్‌లో ఇండియా చైనా బోర్డర్ వద్ద చైనీస్ ట్రూప్ అంబుష్ చేయగా ఆ కాల్పుల్లో 10 మంది భారత జవానులను మృతి చెందడంతో దేశవ్యాప్తంగా అక్టోబర్ 21న పోలీసుల అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు అని తెలియచేసారు. దేశవ్యాప్తంగా ఏడాది కాలంలో 214 మంది పోలీసులు అమరవీరులైనారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇద్దరు(నరేంద్ర, గణేష్) పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించి అమరవీరులైనారు. ఈరోజు నుంచి వచ్చే 11 రోజుల పాటు పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. అలాగే పోలీసు కుటుంబాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని, పోలీసు డిపార్ట్మెంట్ వారికి ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఎస్పీ గారు హామీ ఇచ్చారు. అమరవీరుల పవిత్ర ఆత్మ శాంతించాలని, దేశంలో విధి నిర్వహణలో మరణించినటువంటి కుటుంబాలకు ప్రగాఢమైన సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ శ్రీ పి. ప్రశాంతి మాట్లాడుతూ దేశ సార్వభౌమాధికారాన్ని, దేశ పౌరుల ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో పోలీసులు ప్రదర్శించిన త్యాగాలను స్మరించుకునే రోజు అని తెలియజేశారు. పోలీసు శాఖలో ఉద్యోగం స్వీకరించిన నాటి నుండి ప్రమాదకరమైన ఘటనలు ఎదుర్కొంటూ దేనికి కూడా జడవకుండా బెదరకుండా తీసుకున్న ఈ ఉద్యోగ బాధ్యత ఈ ప్రజల ధన, మాన ప్రాణాల రక్షణలో అసువులు బాసిన కూడా వారిని రక్షించే గొప్ప ధైర్యము కలిగినటువంటి వృత్తి. పోలీసు శాఖలో పని చేసే ప్రతి అధికారి నిత్యము తన కోసం కాకుండా ప్రజల కోసమే, మేము ఈ సమాజంలో ఉన్నాము అనే భరోసా సమాజానికి కలిగేటట్టుగా అందరూ చేస్తున్నటువంటి తీరుకి మనస్ఫూర్తిగా పోలీసు శాఖ సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ చిన్ని రాములు, మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్, అడిషనల్ ఎస్పీ( లా అండ్ ఆర్డర్) అల్లూరి వెంకట సుబ్బరాజు ఇన్స్పెక్టర్( ఎస్ బి) అనసూరి శ్రీనివాసరావు డిఎస్పీలు, సిఐలు, ఆర్ ఐ లు, ఎస్సైలు మరియు సిబ్బంది హాజరై పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించి,స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించారు.








## వెంకన్న మృతదేహానికి నివాళ్ళర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**వేములపల్లి అక్టోబర్ 20 సూర్య న్యూస్** శ్యామల వెంకన్న కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉండి ఆదుకుంటామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి - బిఎల్ఆర్అన్నారు.నల్గొండ జిల్లా వేములపల్లి మండలం లక్ష్మీదేవి గూడెం గ్రామానికి సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక రిపోర్టర్ తండ్రి శ్యామల వెంకన్న (55) గత రెండేళ్లుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధప డుతూ మృతి చెందడం జరిగింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,కాంగ్రేస్ పార్టీ, నాయకులతో కలిసి ఆదివారం వెంకన్న మృతదేహాన్ని సందర్శించి మృత దేహం పై పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వాలిబాల్ టోర్నమెంట్ ప్రారంభం

**హిదూపురం అక్టోబర్ 21సూర్య న్యూస్** స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ చొరవతో సోమవారం రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ క్రీడాజ్యోతి వెలిగించిన నందమూరి బాలయ్య సతీమణి వసుంధర దేవి క్రీడా పతాకం ఎగరవేసి వాలీబాల్ టోర్నమెంట్ తొలి బంతివేసి వసుందర దేవి ప్రారంభం గావించారు.యువతలో క్రీడా స్ఫూర్తి నింపేందుకే ఈ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు యువత చదువుతోపాటు క్రీడలు నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలి క్రీడలు అన్ని రంగాలకు స్ఫూర్తిదాయకం వసుందర దేవి అన్నారు.క్రీడల పట్ల బాలయ్య కు చిత్తశుద్ధి ఉంది అన్నారు.అదేవిదంగా క్రీడలనుప్రోత్సహించాలని ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియం కు రెండు కోట్లు మంజూరుచేయడం జరిగిందనిఈ సందర్భంగా వెల్లడించారు.ఈ కార్యక్రమం లోరాష్ట్ర శాప్ చైర్మన్ రావినాయుడు, స్థానికనాయకులు, వ్యాయమ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




### పలివెల ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో

## పాల్గొన్న చిర్ల జగ్గిరెడ్డి

**కొత్తపేట అక్టోబర్ 21 సూర్య న్యూస్** కొత్తపేట మండలం పలివెల గ్రామంలో కోటమెరక నందు శ్రీ వరసిద్ధి వినాయక స్థిర ప్రతిష్ట పూర్వక శ్రీ భక్తాంజనేయ స్వామి వారి నూతన ఆలయ పునః ప్రతిష్ట ,విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. గత 5 సంవత్సరాల కాలంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలో ఉండగా కొత్తపేట నియోజకవర్గంలో చిర్ల జగ్గిరెడ్డి శాసన సభ్యులుగా ఉన్నప్పుడు గత ఫిబ్రవరిలో ఈ దేవాలయానికి శ్రీవాణి ట్రస్ట్ నుండి 10 లక్షల రూపాయలు, ఎన్ఆర్ఈజీఎస్ నుండి 5 లక్షల రూపాయలు మంజూరు చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు , గ్రామ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## 45వ డివిజన్లో అక్రమ నిర్మాణాలు..!

### అక్రమ నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన బిల్డింగ్ ఇన్స్పెక్టర్..?

### ప్లానింగ్ సెక్రటరీ ప్రియాంక కు అంతా తెలుసు..!

**విజయవాడ అక్టోబర్ 21 సూర్య న్యూస్** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 45వ డివిజన్లో భారీ అక్రమ నిర్మాణాలు వెలిశాయి, అక్రమ నిర్మాణాలని ప్లానింగ్ సెక్రటరీ ప్రియాంకకు అంతా తెలుసని ప్రియాంక కనుసైకిలోనే జరిగాయని ఈ ప్రాంతంలో ప్రచారం జరుగుతుంది ప్లాన్స్ సెక్రటరీ ప్రియాంక బిల్డింగ్ ఇన్స్పెక్టర్ వద్దకు అక్రమ నిర్మాణాలు వ్యవహారం తీసుకువెళ్లగా బిల్డింగ్ ఇన్స్పెక్టర్ ప్లానింగ్ సెక్రటరీ ఇద్దరు కలిసి అక్రమ నిర్మాణాల దారుల వద్ద భారీగా తీసుకొని ఈ అక్రమ నిర్మాణాల గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు అన్న ప్రచారం ఊపు అందుకుంది.కబేల సెంటర్ వద్ద పెంట్ హౌస్ నిర్మాణానికి ప్లానింగ్ సెక్రటరీ ప్రియాంక గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.పీతల గంగరాజు పారిలో కమర్షియల్ గా షాపులు నిర్మించారు. రోటరీ నగర్ లో భారీ ఎత్తున అక్రమ నిర్మాణాలు చేపట్టారు.పదుల సంఖ్యలో ఉన్న ఈ అక్రమ నిర్మాణాలు ప్లానింగ్ సెక్రటరీ ప్రియాంక కనుసైగలోనే బిల్డింగ్ ఇన్స్పెక్టర్ కి భారీగా ముడుపుల అందించారని ప్రచారం జరుగుతుంది.ఈ అక్రమ నిర్మాణాలపై విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర స్పందించి ప్లానింగ్ సెక్రటరీ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు



# కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ధర్నా విజయవంతం

### మద్దతు నిలిచిన ఎమ్మెల్సీ లక్ష్మణరావు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు

**విజయవాడ అక్టోబర్ 21సూర్య న్యూస్** ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్స్ (విలేజ్ హెల్త్ క్లినిక్స్) లో వైద్య సేవలు అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమస్యల పరిష్కారం కొరకు విజయవాడ లో రాష్ట్ర స్థాయి ధర్నా విజయవంతంగా పూర్తయింది. అనంతరం వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు గా వేతనాలు పెంచలేదు. నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగస్తులు అందరితోపాటు జీతాలు పెంచకపోవడం, బకాయిలో ఉన్న10 నెలలు ఇన్సెంటివ్స్, హెల్త్ క్లినిక్స్ అద్దెలు %ఠ% కరెంట్ బిల్లుల మొత్తం తక్షణ విడుదల చేయాలని సి. హెచ్. ఓ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీ.హెచ్.ఓ లను రెగ్యులరైజేషన్ చేయాలని, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు మరియు జీవన వ్యయాలకి అనుగుణంగా 40,000 ఫిక్స్ కన్సాలిడేటెడ్ పే గా ఇవ్వాలని, ప్రావిడెంట్ ఫండ్ పునరుద్ధరన హెచ్ ఆర్ పాలసీ అమలు మరియు ఇతర సమస్యలు పరిష్కరించాలి.సీ హెచ్ ఓ ల ధర్నాకు మద్దతు తెలుపుతూ యం.యల్.సీ కే.యస్ లక్ష్మణ్ రావు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏ.వీ నాగేశ్వరరావు నేషనల్ హెల్త్ మిషన్ జే.ఏ.సీ చైర్మన్ డి.దయా మణి,ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమా దేవి మరియు వివిధ సంఘాల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న సిహెచ్ఓ లు హాజరయ్యారు. సిహెచ్ఓ సంఘ నాయకులు మధుసూదన్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.





EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# హమాలీల సమస్యలు పరిష్కరించాలి

**సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్**

**గోరంట్ల అక్టోబర్ 21 సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలో ఉన్న హమాలీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి అని సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ కేంద్రంలోని సరస్వతి విద్యా మందిరంలో జనరల్ హమాలి ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి నాగార్జున అధ్యక్షత వహించారు ముఖ్య అతిథులుగా సిఐటియుజిల్లా కార్యదర్శి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు పెదబల్లి బాబా, సిఐటియు మండల కన్వీనర్ కమల్ భాష ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ నిత్యవసర సరుకులు హమాలీలు ప్రజలకు చేరువేస్తున్నారు అదేవిధంగా భద్రతకు దూరంగా బ్రతుకు భారంగా ఉన్న పరిస్థితి కేరళ తరహాలో హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాలని సందర్భంగా డిమాండ్ చేశారు. నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు ప్రసాద్, కార్యదర్శి కుల్లాయప్ప, కోశాధికారి నాగార్జున, ఉపాధ్యక్షులు బి గంగాధర్, శీన, సహాయ కార్యదర్శులు వీ ,సీనప్ప బీ, సీనప ఇరవై మంది కమిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. కార్మిక సమస్యలు పరిష్కారం కోసం సిఐటియు ఉంటుందిఅని తెలిపారు.



## పశువుల షెడ్లు నిర్మాణం కొరకు

# విడతల రూపంలో పేమెంట్

**దేవరపల్లి అక్టోబర్ 21సూర్య న్యూస్** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా దేవరపల్లి మండలం నందు 2024 –25 ఆర్థిక సంవత్సరానికి పశువుల షెడ్లు నిర్మాణం కొరకు దరఖాస్తు చేసుకున్న మరియు శాంక్షన్ అయిన లబ్ధిదారులకి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు %ఖఎఖ%. దుర్గారావు మరియు ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా లబ్ధిదారులు అందరికీ కూడా ఈ పశువుల షెడ్లు కట్టుకునే విధానం త్వరగా కంప్లీట్ చేసుకోవాలని వారికి విడతల రూపంలో పేమెంట్ విధానం గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీనివాసరావు మరియు టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొనడం జరిగింది.




# రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది

**కాలువలు పూడికలు తీయించి రైతుకు లాభసాటిగా చేస్తాం**

**ప్రాణం ఉన్నంత వరకు ప్రజల కోసమే పనిచేస్తా :**

**ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**


**పామిడి అక్టోబర్ 21 సూర్య న్యూస్** చాలామంది రైతులు ఇబ్బందులు పడుతుంటే దీన్ని గమనించి రైతుల కోసం పెన్నా నదులు నీటిని విడుదల చేస్తే రైతులు బాగుంటారని మండల ప్రజలు తెలియజేస్తే వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి పెనకచర్ల డ్యాము కాలువలకు నీటిని సోమవారం విడుదల చేశారు. అనంతరం గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం మరియు పామిడి మండల ఇంచార్జ్ ఈశ్వర్ మాట్లాడుతూ పామిడి మండలంలో ఉన్న రైతులందరికీ మేలు జరుగుతుందని ఉద్దేశంతో నీరు తక్కువ ఉన్న మీకోసం ఎలాగైనా మా రైతులు బాగుంటే మేము కూడా మా రాష్ట్రం బాగుంటుందని మాట్లాడిన తర్వాత నీటిని విడుదల చేశాం ఇక్కడ కాలువలు పూడిక లేనందున గతంలో ఐదు టీఎంసీలు నీరు ఉండేది ఇప్పుడు ఒక టీఎంసీ 9 ఉన్నందున త్వరలో ఇబ్బందులు తొలగి మనకోసం గంగాదేవి కరుణించి మనకు మంచి జరిగేలా వర్షం కురుస్తుందన్నారు. ఎందుకంటే నారా చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ రాష్ట్ర ప్రజల కోసం ముఖ్యమంత్రి అడుగుజాడల్లో నడుచుకున్నటువంటి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా రాష్ట్రం కోసం ఎల్లప్పుడూ పనిచేస్తూ ఉన్నందున దైవ బలం వలన కచ్చితంగా త్వరలో మరల వానలు రావటం ఖాయం ఏది ఏమైనా అతి తక్కువ సమయంలో నమ్మకముంచి ప్రజలకు మాకు ఓట్లు వేసినందుకు వారి రుణం మా ప్రాణం ఉన్నంతవరకు కోసమే పని చేస్తామని ముక్తకంఠంతో తెలియజేశారు ఎందుకంటే సంవత్సరాలు చరిత్ర ఉన్నవారు కూడా మా చేతుల ఓటమి చెందాలంటే మీ దయవలనే మేము గెలిచా మీ త్వరలో మీ సమస్యలన్నీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా బంధువు ఆర్ఆర్ రమేష్ ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్రిమల ప్రభాకర్ చౌదరి,జింకల సంజీవ, జనసేన మండల అధ్యక్షుడు ధనుంజయ, బిజెపి నాయకులు లక్ష్మీదేవి, రైజింగ్ రాజశేఖర్, ముసలి రెడ్డి ,హనుమంత రెడ్డి, రాజేష్ నాయక్,వడ్డే ఆనందు,సుదర్శన్, పాల్యం నారాయణస్వామి ,తూర్పుంటి ఓబులేసు, మహేష్ చౌదరి,ధనుంజయ్ చౌదరి ,రాము అశోక్, వెంకటేష్,విష్ణు, మజ్జిగ చంద్ర, కోనేపల్లి రామాంజనేయులు, రంగనాయకులు, రాజు బి శ్రీనివాసుల రెడ్డి, శేఖర్ ,సుంగిరెడ్డి,జై కుమార్,వెంకటేష్ మరియు తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బిజెపి పార్టీ నాయకులు రైతులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# పోలీసుల సంస్కరణ దినోత్సవం

**దుత్తలూరు అక్టోబర్ 21 సూర్య న్యూస్** మండలంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఎస్ ఐ.పి. ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో సిద్దార్థ పాఠశాలలోని విద్యార్థులతో దుత్తలూరు నాలుగు రోడ్ల కూడలిలో ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ర్యాలీ అనంతరం మానవహారం ఏర్పాటుచేసి పోలీస్ అమర వీరులకు నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ మాట్లాడుతూ, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను మరువలేమని, ఈరోజు నుంచి మండలంలో పది రోజుల పాటు అమరవీరులను స్మరించుకుంటూ కొన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు

**విధి నిర్వహణలో ప్రాణాలను తృణప్రాయంగా భావించి ప్రజల శ్రేయస్సుకై ప్రాణత్యాగం చేసిన పోలీసుల సేవలు మరువలేము**

**విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించిన**

**జిల్లా కలెక్టర్.రాజకుమారి గనియా,జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

**నంద్యాల టౌన్ అక్టోబర్ 21సూర్య న్యూస్ :** బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయం నందు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పెరేడ్ కమాండర్ నాగభూషణం వద్ద నుండి జిల్లా కలెక్టర్ గారు మరియు ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఏ ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు విధి నిర్వహణలో మరణించిన వారి వివరాలను అందరికీ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఇక్కడికి విచ్చేసిన పోలీస్ కుటుంబ సభ్యులకు ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగా నిర్వహిస్తున్న పోలీసులు సిబ్బందికి అందరికి నమస్కారం విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. మనందరికీ తెలుసు పోలీస్ ఉద్యోగం అన్నది ఎంతో స్ఫూర్తిదాయకమైన గౌరవప్రదమైన అత్యంత బాధ్యతాయుతమైన ఉద్యోగం ఎందుకంటే పగలనక రాత్రనక వర్షాన్ని ఎండను లెక్కచేయకుండా కఠిన పరిస్థితుల్లో కూడా ప్రజల గురించి పనిచేస్తుంటారు. ప్రజలతో, ప్రజాప్రతినిధులతో ఇతర అధికారులతో సత్సంబంధాలు కలిగిఉంటూ, శాంతిభద్రతల విషయంలో మహిళలపై జరిగే నేరాలు, చాలా సున్నితమైన విషయాలలో చాకచక్యంగా పరిష్కరిస్తూ ఉద్యోగ బాధ్యతలను నిర్వహించాలి. అందుకే పోలీసు ఉద్యోగం అన్నది చాలా కష్టంతో కూడుకున్నదని తెలియజేశారు. మరియు పోలీసు ఉద్యోగం అంటే కుటుంబంతో చాలా తక్కువ సమయం గడుపుతూ ఉద్యోగ జీవితంలో ఎక్కువ సమయం గడపవలసి వస్తుంది అటు కుటుంబాన్ని ఇటు ఉద్యోగాన్ని రెండింటిని బ్యాలెన్స్ చేసుకుంటూ జీవితంలో ముందుకు సాగాలని తెలియజేశారు. ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా మేమున్నామని ముందు నిలబడి పనిచేయాలని సంకల్పంతో విధులు నిర్వహిస్తున్న పోలీసు ఉద్యోగులందరికీ పేరుపేరున అభినందనలు తెలియజేస్తున్నాను. ఇలాంటి బాధ్యతలను నిర్వర్తిస్తూ ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. ఇది ఎంతో బాధాకరం. వారి యొక్కలోటుని మనం ఎవ్వరము తీర్చలేము కావున అటువంటి వీరులను స్మరించుకుంటూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఘనంగా నివాళులు అర్పిస్తున్నాను. పోలీస్ అమరవీరుల కుటుంబాలకు నంద్యాల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ తరఫున అండగా ఉంటామని కలెక్టర్ గారు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంనకు విచ్చేసిన నంద్యాల జిల్లా కలెక్టర్ %డ% జిల్లా మేజిస్ట్రేట్ రాజకుమారి గనియా, ఐ ఏ ఎస్ కి,పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులకు,నంద్యాల జిల్లా పోలీస్ అధికారులు మరియ సిబ్బంది అందరికి నమస్కారము. పోలీసు అమరవీరుల త్యాగనిరతిని స్మరించుకొనుటకు ప్రతి సంవత్సరము అక్టోబర్ 21 వ తేదీని పోలీసు అమరవీరుల సంస్మరణ దినముగా పరిగణిస్తున్నాము. దేశ మరియు రాష్ట్ర భద్రత కోసం పగలనక, రేయనక విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది డ్యూటిని విజయవంతముగా నిర్వహించ డములో భాగంగా తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి ప్రజల శ్రేయస్సుకై ప్రాణాత్యాగం చేశారు, చేస్తూనే ఉన్నారు. ఈ త్యాగాలను, సేవలను సింహావలోకనం చేసుకుంటూ సేవ యొక్క అర్థాన్ని, పరమార్థాన్ని గుర్తిస్తూ వీరిని కొనియాడుట మన అందరి కర్తవ్యము. 1959 అక్టోబరు 21 వ తేదీన భారత్ – చైనా సరిహద్దు లఢఖ్లోని హాట్ స్ప్రింగ్ వద్ద పహారాలో ఉన్నటువంటి 10 మంది సి.ఆర్.పి.ఎఫ్ జవానులపై చైనా చొరబాటుదారులు దాడి చేయగా ధైర్యసహసాలతో వారిపై ప్రతి దాడి చేస్తూ తమ చివరి రక్తపుబొట్టు వరకు పోరాడి వీరమరణం పొందినారు. స్వాతంత్ర్యం తరువాత దేశభద్రత కోసం పోలీసులు ప్రాణాలు అర్పించిన మొట్టమొదటి సంఘటన అది. అప్పటి నుండి ప్రతి సంవత్సరము విధినిర్వహణలో మరణించిన పోలీసువారి జ్ఞాపకార్థం అక్టోబర్ 21వ తేదిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినముగా జరుపుకొనుచున్నాము. ఒకరి కోసం చేసే త్యాగం ఉన్నతమైనదైతే ప్రజారక్షణ కోసం చేసే త్యాగం మహెూన్నతమైనది. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విధినిర్వహణలో పోలీసుల వీరమరణాల సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉంది. పోలీసు అమరవీరులను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకుంటూ అమరవీరుల కుటుంబాలకు అండదండగా ఉన్నాము. అమరవీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి సమస్యలను పరిష్కరించడము మరియు వారి కష్టాలకు అండగా నిలుస్తున్నాం. పోలీసు సంక్షేమానికి సిబ్బందికి సంబంధించిన ఆరోగ్య–భద్రత, పోలీసు జీతాల ప్యాకేజీ (%భూూ%) మరియు పోలీసు భద్రత రుణం, భద్రత వివాహ రుణం, భద్రత గృహ రుణం వంటి వాటిని ఏర్పాటుచేయడం జరిగింది. పోలీస్ సిబ్బంది ఐక్యత కోసం శిక్షణ, క్రీడా పోటీలు, భదఖానా మొదలగు వాటిని ఎప్పటికప్పుడు జరిపించడం జరుగుతుంది. పోలీస్ సిబ్బంది ఎవరైనా చనిపోతే వారికి, వారి కుటుంబ సభ్యులకు అంత్యక్రియలకొరకు 25,000/– రూపాయలు ఇవ్వటం జరుగుతుంది. అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ పోలీసులు అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తూ అమరులైన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ జోహార్లు అర్పిస్తున్నాము.







# ప్రజా సమస్యలపై ప్రజాపాలన

**ప్రజాపాలనలో సేకరించిన దరఖాస్తులపై సమీక్ష సమావేశం: శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి**


**వేములపల్లి అక్టోబర్ 22 సూర్య న్యూస్** మండలంలో ప్రజా సమస్యలపై ప్రజా పాలనలోమిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. వేములపల్లి మండల కార్యాలయం నందు అధికారులతో కలసి ఇప్పటివరకు ప్రజాపాలనలో సేకరించిన దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని విభాగాల అధికారులకు వచ్చిన ఫిర్యాదులు ఇప్పటివరకు పరిష్కరించిన సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే నియోజకవర్గం,రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామ పంచాయితీ కార్యదర్శుల పాత్ర చాలా కీలకం అన్నారు. వేములపల్లి మండలంలో ధాన్యం పండించే రైతులు అధికం కావున ధాన్యం కొనుగోలు విషయంలో రైస్ మిల్లర్లకు తరలించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు అందరూ గ్రామాల్లో రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలి. రైతులకు రవాణా విషయంలో ఎటువంటి సమస్యలు లేకుండా ప్రమాదాలు జరగకుండా రహదారులు అన్ని మరమ్మతు పనులు చేయాలి అని ఆర్.బి, ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ప్రజలతో, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి వారి నుంచి ఫిర్యాదులు సేకరించారు. ప్రజలు,రైతులు తమ సమస్యలు పరిష్కారం కోసం మిర్యాలగూడ పట్టణం వరకు దూర ప్రయాణాలు చేసి ఇబ్బంది పడుతున్నారు అలా వారికి ఇబ్బంది కలగకుండా అధికారులను వారి దగ్గరకి తీసుకొని రావాలని అనే లక్ష్యంతో ఏర్పాటు చేసిందే ప్రజా సమస్యలపై ప్రజా పాలన కార్యక్రమం అన్నారు. ప్రతీ వారం ఆయా మండలాల అధికారుల సమక్షంలో కొనసాగుతుంది అన్నారు. అధికారులు ఫిర్యాదులు తీసుకోడమే కాదు వాటి పరిష్కారం కూడా వేగంగా జరగాలి అన్నారు. గ్రామ రాజ్యం నిర్మాణం జరగాలి అంటే ఈ ప్రజా పాలన విజయవంతంగా నిర్వహిస్తూ, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.






# ఎమ్మెల్యేని సన్మానించిన రైతులు

**పామిడి అక్టోబర్ 21 సూర్య న్యూస్** మండలంలో ఉన్న రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుంతకల్లు నియోజకవర్గం గుమ్మనూరు జయరాం మరియు పామిడి మండల ఇంచార్జ్ ఈశ్వర్ కి రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పిన వెంటనే స్పందించి ల కోసం నీటిని విడుదల చేసినందుకు కృతజ్ఞతగా మండలంలో ఉన్నటువంటి రైతులు సన్మానించారు. అనంతరం గుమ్మనూరు ఎమ్మెల్యే మీరు సన్మానించడం నాకు గొప్ప కాదు వర్గ ప్రజల కోసం పనిచేయడం నా బాధ్యత అని తెలియజేశారు ఎందుకంటే రాష్ట్రం బాగుండాలంటే రైతు బాగుంటే మనమందరం మన కుటుంబాలు బాగుంటాయి త్వరలో పార్టీ కోసం పనిచేసిన వారు నా గెలుపు కోసం పనిచేసిన వారికి కచ్చితంగా న్యాయం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగనాయకులు, రాజు పశువుల నాగరాజు, జింకల సంజీవ, బి.మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# తహసిల్దార్ ఎంపీడీవో లకు సర్పంచ్ ల ఘన సన్మానం

**గోరంట్ల అక్టోబర్ 21 సూర్య న్యూస్** మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ మారుతి మరియు ఎంపీడీవో పి నరేంద్ర కుమార్‌లకు మండలంలోని సర్పంచులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు, అలాగే సర్పంచులు తాసిల్దార్ ఎంపీడీవో లను పరిచయ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాలే జయరాం నాయక్, సర్పంచులు అశ్వర్థ రెడ్డి, ప్రభాకర్ రావు,నర్సిరెడ్డి, నరసింహమూర్తి, ఆంజనేయులు, చిన్న గంగప్ప, వాసుదేవ నాయక్, ప్రమీల మునలి రెడ్డి, గంగాధర్, ప్రభావతి ఆది, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.




# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**

**గుంతకల్లు అక్టోబర్ 21 సూర్య న్యూస్ :** పట్టణం క్యాంపు కార్యాలయం నందు సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి మరియు గుమ్మనూరు నారాయణ, జయరాం తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ తో కలిసి గుంతకల్లు నియోజకవర్గం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. గుంతకల్లు నియోజకవర్గానికి సంబంధించిన పేద ప్రజలు అనారోగ్యాల కారణంగా హాస్పిటల్ చుట్టూ తిరిగి డబ్బులు ఖర్చు పెట్టుకుని ఇబ్బందులు పడుతున్నారని, జరిగిన విషయాన్ని గుమ్మనూరు జయరాం తో చెప్పడం జరిగిందని ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యుడిగా నేను వారికి అండగా ఉండాలని ఉద్దేశంతో నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో నియోజకవర్గంలోని పామిడి,గుత్తి,గుంతకల్లు మండలాల కు సంబంధించిన లబ్ధిదారులకు ఎన్డీఏ కూటమి ఏర్పడిన వందరోజుల లోపే సుమారుగా 6,20,000/- రూ చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగిందని నారా చంద్రబాబు నాయుడు అట్టడుగు వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ ,ఓసీ మైనార్టీ కుటుంబాలకు ఇంటికి పెద్ద కొడుకుగా ఉండి అందరిని కాపాడుకుంటూ వస్తున్నారని కచ్చితంగా మళ్ళీ ఇటువంటి ముఖ్యమంత్రి ని ఆశీర్వదించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు మరియు ఎస్సీ ఎస్టీ ,బీసీ ,ఓసి ,మైనార్టీ నాయకులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





సూర్య



### భరోసా కల్పించలేకపోతున్న

# కూటమి ప్రభుత్వం

**నిరాశలో కేడర్**

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 21 సూర్య న్యూస్** జగ్గయ్యపేట నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం కార్యకర్తలకు భరోసా కల్పించలేకపోతుందని చర్చ జోరుగా సాగుతుంది.ఇటీవల జరిగిన ఎన్నికలలో సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల్లోకి వెళ్లి విజయం సాధించిన కూటమి ప్రభుత్వం సొంత కార్యకర్తలను అన్యాయం చేసిందని జగ్గయ్యపేట నియోజకవర్గంలో జోరుగా చర్చ సాగుతోంది. ఇసుక మద్యం మట్టితోలకాలలో ఇంకా అనేక రకమైన వ్యాపారాలలో పక్క పార్టీ నుంచి వచ్చిన వారికే ప్రాధాన్యం ఇస్తున్నారని 10- 15 సంవత్సరాల గా పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు ఎటువంటి న్యాయం జరగడం లేదని తెలుగుదేశం కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాయుకుల ఇళ్ళకి వెళ్లి కార్ల డోర్లు తీసి ఇంటిముందు కాపలాగా ఉండే కొంతమందికి మాత్రమే పనులు జరుగుతున్నాయని నియోజకవర్గ వ్యాప్తంగా గుసగుసలు వినపడుతున్నాయి ఉదాహరణగా ఇటీవల జరిగిన ఎన్నికలలో జగ్గయ్యపేట పట్టణంలోని 39వ బూత్ 329 మెజార్టీ సాధించింది కానీ నాయకులు రైతు బజార్లో ఒక కూడా కౌంటర్ కేటాయించలేదు. కనీసం బూతు ఇంచార్జికి కనీస గౌరవం కూడా ఇవ్వడం లేదు. ఇటీవల వరదలు వచ్చి ఆర్టీసీ కాలనీ వాసులు నష్టపోతే ప్రభుత్వ నుంచి ఎటువంటి ఆర్థిక సహాయం అందలేదు.మరియి ఎమ్మెల్యే కార్యాలయంలో కొంతమంది స్వార్థపరులైన పి ఏ ల కారణంగా శాసనసభ్యులకు చెడ్డ పేరు వస్తున్న ఎమ్మెల్యేలు దృష్టి సారించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఏమైనా అడిగితే పార్టీకి శత్రువుగా చూస్తున్నారని ఇన్చార్జి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దయచేసి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు మంత్రివర్యులు నారా లోకేష్ బాబు ఇలాంటి సమస్యలపై దృష్టి సారించాలని నియోజకవర్గంలో పార్టీ ప్రతిష్ట కోసం పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను గుర్తించాలని నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు కోరుతున్నారు.

### 42 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు

# ఎమ్మెల్యే నానాజీ శంకుస్థాపన

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 21సూర్య న్యూస్** ఎమ్మెల్యే నానాజీ పల్లె పండగ పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలతోగ్రామాలకు,పల్లెలకు మహర్దశ పట్టిందని కాకినాడ రూరల్






ఎమ్మెల్యే పంతం నానాజీ పేర్కొన్నారు.ఎన్ ఏ డి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా కాకినాడ రూరల్ కరప మండలం కొరిపల్లె,జడ్.భావారం, గొడ్డటి పాలెం, వలసపాకల,వేములవాడ గ్రామాలలో సుమారు 42లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పంతం నానాజీ శంఖుస్థాపనలు చేసారు. ఈ కార్యక్రమానికి గొడ్డటి పాలెం గ్రామ సర్పంచ్ గోన అనూష, ఆంజనేయులు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథి ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనే పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల ధ్యేయమని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర వ్యాప్తంగా 4,500కోట్లు నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు.రాబోయే ఆరు నెలల కాలంలో నియోజకవర్గంలో ప్రతి ఇంటికి మంచినీరు, రోడ్లు,డ్రైనేజీ వంటి అన్ని మౌలిక సదుపాయాలు 12.6 కోట్ల రూపాయలతో కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనుపమ, ఈవో పీ ఆర్ డి సలాది శ్రీనివాసరావు,ఏపీవో రమణ కుమార్, మాజీ మంత్రి చిక్కాల రామ చంద్రరావు,కోఆర్డినేటర్ కటకం శెట్టి బాబి, టిడిపి నాయకులు డా. చప్పిడి వెంకటేశ్వరరావు,నులుకుర్తి వేంకటేశ్వరరావు, కరప మండల జనసేన పార్టీ అధ్యక్షులు బండారు మురళి, భోగి రెడ్డి కొండలరావు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి భోగి రెడ్డి గంగాధర్, పంచాయతీ కార్యదర్శి పంపన త్రిమూర్తులు, ఎంపీటీసీ పెద్దింశెట్టి సుజాత, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు వీరం రెడ్డి ముత్యాలరావు, ఎక్స్ సర్పంచ్ మేడిశెట్టి పాపారావు, జనసేన టిడిపి సీనియర్ నాయకులు నక్క బ్రహ్మాజీ, నక్క అంజిబాబు, నక్క రాజబాబు, ఆలమూరు చిన్నారావు , గంజా జై రాంబాబు, కడియాల శీను బాబు,దాసరి ఏకలవ్యుడు, వారా వీరభద్రరావు, సవరపు సత్తిబాబు, కొత్తూరు దొరబాబు, వీరం రెడ్డి సందీప్,వార్డ్ మెంబర్స్ నక్క భవాని, నక్క వీరబాబు, చోడ బత్తుల మణికంఠ, నక్క గంగా భవాని,వాసంశెట్టి సురేష్, గంజా గోవిందరాజులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


### నందవరం లో ఘనంగా మాత దేవమ్మ అవ్వ

# పండుగ మహోత్సవం

**ప్రత్యేక పూజలు నిర్వహించిన దేశాయ్ మాధవరావు**

**నందవరం అక్టోబర్ 21 సూర్య న్యూస్** నందవరం గ్రామం కోట వీధిలో వెలిసిన శ్రీ మాత దేవమ్మ అవ్వ పండుగత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు .ముందుగా ఉదయం నుంచే ఆకుపూజ, కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.





దేవాలయ కమిటీ సభ్యులు అమ్మవారిని పూలమాలలు, పట్టుచీర, పసుపు,కుంకుమ, గాజులతో అలంకరించారు. ప్రత్యేక అభిషేకాలు నిర్వహించా రు.గ్రామ ప్రజలు అమ్మవారిని సందర్శించి మొక్కులను తీర్చుకున్నారు. గ్రామంలోని యువకులు దేవాలయాన్ని సందర్శించి గజమాలను అమ్మవారికి సమర్పించారు.గ్రామ ఆడప డుచులు పట్టు చీరలు,గాజులు అమ్మవారికి సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు.భక్తుల రద్దీతో అమ్మవారి దేవాలయంలో సందడి నెలకొంది. దేవాలయంలో భజన కార్యక్రమాలను నిర్వహించారు.టిడిపి నాయకులు మాధవరావు దేశయ్, వైసీపీ నాయకులు శివారెడ్డి గౌడ్, అమ్మవారిని సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు.కమిటీ సభ్యులు మీసాల సంపత్, పొంపయ్య ,మల్లికార్జున,ఆలయంలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడారు.10 లక్షల రూపాయల వ్యయంతో అమ్మవారి దేవాలయాన్ని పునర్ నిర్మించడం జరిగిందని.దేవాలయ నిర్మాణానికి 10 లక్షల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందించిన దాతలు,పెద్దలకు అమ్మవారు తోడుగా ఉండాలని అమ్మవారిని వారు ప్రార్థించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

# శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం

**పటిష్టమైన శాంతిభద్రతలతోనే అభివృద్ధి సాధ్యం...విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు మరువలేనివి :ఎస్పీ రోహిత్ రాజు**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో అక్టోబర్ 21 సూర్య న్యూస్** విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) ను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించిన జిల్లా పోలీసులు భద్రాద్రి కొత్తగూడెం హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ అమరవీరుల దినోత్సవం (ఫ్లాగ్ డే) ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ ఐఏఎస్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ కలెక్టర్ ని ఆహ్వానించిన అనంతరం పెరేడ్ కమాండర్ లాల్ బాబు ఆధ్వర్యంలోని సాయుధ దళ పోలీసులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘవిద్రోహశక్తులచే పోరాడి చనిపోయిన పోలీస్ పోలీసు అమర వీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు.ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ,ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్పందించి ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించడంలో ఎల్లప్పుడు పోలీస్ శాఖ ముందు ఉంటుందని అన్నారు.శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని,మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉండటమే ప్రధాన కారణమని అన్నారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు ఈ రోజు శ్రద్ధాంజలి ఘటించడం





జరుగుతుందని తెలిపారు.ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని,శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారాని ఎండ,వాన,పగలు,రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగల్ని కూడా త్యజించి,ప్రజల కోసం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలని సైతం పణంగా పెట్టి సంఘ విద్రోహశక్తులచే పోరాడి వీరమరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి,గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని తెలిపారు.అక్టోబర్ 21 అంటే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం.1959లో చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇదని తెలిపారు.ఈ సమరంలో 10 మంది జవాన్లు అమరులయ్యారని,1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులోని అక్షయచిన్ ప్రాంతంలో సుమారుగా 16,000 అడుగుల ఎత్తులో తీవ్రమైన చలిలో కాపలా కాస్తున్న సిఆర్పిఎఫ్ జవాన్లు, దురాక్రమణకు ప్రయత్నించిన చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి వీర జవాన్లు ప్రాణాలర్పించడం జరిగిందని తెలిపారు.అప్పటినుంచి దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించుకుంటూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని తెలిపారు.పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుంది అనడానికి మన రాష్ట్రమే నిదర్శనం .పోలీసుల త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా భౌతిక రక్షణ నుండి, సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ కార్యదీక్షతో, సేవాభావంతో పని చేస్తుందని అన్నారు.విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివి చెప్పారు.అమర వీరులయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31జాతీయ ఐక్యతా దినోత్సవం వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం ఈ సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా తీవ్రవాదులు,సంఘ విద్రోహక శక్తుల చేతుల్లో అమరులయిన 214 మంది పేర్లను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి. సాయి మనోహర్ చదివి వినిపించారు.అనంతరం జిల్లా కలెక్టర్,ఎస్పీతో పాటు అక్కడ పాల్గొన్న అధికారులంతా అమరవీరుల స్తూపానికి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.సాయి మనోహర్,డిఎస్పీలు చంద్రభాను, రెహమాన్,మల్లయ్యస్వామి,రవీందర్ రెడ్డి,సతీష్ కుమార్,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ మరియు సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు,పోలీస్ కార్యాలయ సిబ్బంది,స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సామినేని ఉదయభాను కి శుభాభినందనలు తెలిపిన

# తిరువూరు జనసేన నేతలు

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 21 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ని



సోమవారం తిరువూరు నియోజక వర్గము తిరువూరు గంపలగూడెం ఏ. కొండూరు మండల జనసేన నాయకులు కార్యకర్తలు తిరువూరు జనసేన పార్టీ సమన్వయ కర్త జిల్లా కార్యదర్శి మనుబోలు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జగ్గయ్యపేటలోని వారి స్వగృహము నందు మర్యాదపూర్వకంగా కలిసి జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులుగా నియామితులైనందుకు శుభాభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమం నందు జనసేన పార్టీ తిరువూరు ఏ. కొండూరు మండల అధ్యక్షులు పర్సా పుల్లారావు, లకావతు విజయ్, గంపలగూడెం మండలం గాదెగూడెం సర్పంచ్ చెన్న శ్రీనివాసరావు ,మండలాల నాయకులు పసుపులేటి సతీష్, కట్టా చలం గోసు రామకృష్ణ, గూడవల్లి నరసింహారావు ,తూము సాయికృష్ణ, ముదిగొండ్ల సాయికృష్ణ, వేంపాటి అరుణ్, చింతరాల ఇస్సాక్ కోయ రామకృష్ణ, చంద్రాల సత్యనారాయణ, రామిశెట్టి శ్రీరాంరావుల నాగేంద్ర, చంద్రలపాటి కిశోర్, రామచంద్ర రావు, గర్నెపూడి మోహన్, కొంగల కృష్ణరావు, రామిశెట్టి వినయ్ తదితరులు పాల్గొని శుభాభినందనలు తెలియజేశారు.

## పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" కార్యక్రమానికి 28 ఫిర్యాదులు

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 21సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు అడిషనల్ ఎస్పీ( లా అండ్ ఆర్డర్) అల్లూరి వెంకట సుబ్బరాజు నిర్వహించి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించినారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పి.జి.ఆర్.ఎస్" కార్యక్రమంలో భాగంగా 21.తేదీన జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన "పి.జి.ఆర్.ఎస్" కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఫిర్యాదులను పరిశీలించి నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు జారీ చేశారు. నేటి పోలీసు "పి.జి.ఆర్.ఎస్" కార్యక్రమానికి 28 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు మరియు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించడమైనది.





### వరదల కారణంగా అనేక మంది ప్రజలు

# నిరాశ్రయులు అయ్యారు

**ఫ్రీ మాసన్స్ ఆధ్వర్యంలో వరద బాధితులకు మూడో విడత సహాయ కార్యక్రమం**

**విజయవాడ అక్టోబర్ 21 సూర్య న్యూస్** తుఫాను మరియు వరదల కారణంగా ముఖ్యంగా మన విజయవాడ లోని కొన్ని ప్రాంతాలలో అనేక మంది ప్రజలు నిరాశ్రయులు అయ్యారు. విజయవాడ ఫ్రీ మాసన్స్ ఆధ్వర్యములో మూడవ విడత సహాయక చర్యలలో భాగముగా తెలంగాణ ఏరియా ఫ్రీమాసన్స్ సహకారముతో కొంత మంది నిర్భాగ్యులకైనా సహాయము అందించాలనే ఉద్దేశ్యముతో



ఒక్కొక్క కుటుంబానికి 1 రగ్గు , 1 చీర మరియు 1 లుంగీ తొ కూడిన దుస్తుల కిట్ లను విజయవాడ పూర్ణనందంపేట లోఉన్న ఫ్రీమాసన్స్ హాలు నందు వరద భాదితులు 300 కుటుంబాలకు విజయవాడ ఫ్రీ మాసన్ తరపున రీజినల్ గ్రాండ్ మాస్టర్ ఆఫ్ సదరన్ ఇండియా రైటు వర్షిప్ఫుల్ బ్రదర్ టి.యన్.మనోహరన్ చేతుల మీదుగా పంపిణీ చేయటమైనది. టి.యన్.మనోహరన్ మాట్లాడుతూ విజయవాడ ఫ్రీమాసన్స్ హాలు నందు ఈ ప్రాంత ప్రజలకు 20 లీటర్ల శుద్ధి చేసిన మంచినీళ్లను కేవలము ఐదు రూపాయలకు ఇస్తున్నామని , తుఫాను మరియు వరదల సమయములో కార్పొరేషన్ నుండి పంపులు రానిసమయములో ఉచితముగా అందజేసామన్నారు. సమాజానికి మరియు ఆపద సమయములో ప్రజలకు తమవంతు సహాయ సహకారము అందించుటకు ఫ్రీమాసన్స్ బ్రదర్స్ ఎప్పుడు ముందు వరసలో ఉంటారని చెప్పారు.ఈ కార్యక్రమము లో లింగిపిల్లి రామకృష్ణ ,బాయన అమర్నాథ్ , ఎం.వి.జగన్నాథ్ , పిళ్ళా రవి , శివకుమార్ , ఉమాశంకర్ , విద్యాసాగర్ , జ్యోతిస్వరూప్ నాయర్ , క్షీరసాగర్ , హరిప్రసాద్ , బీర్బల్ , ఉద్దండ రాము మరియు పోతుల హరికిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కండక్టర్ ప్రసాద్ సాహిత్యం, చదరంగంలో విశేష ప్రతిభ

**గోపాలపురం అక్టోబర్ 21 సూర్య న్యూస్:** కండక్టరుగా తన వృత్తిని నిర్వర్తిస్తూనే సాహిత్యంలోనూ,చదరంగంలోనూ విశేష ప్రతిభ చూపుతున్న డాక్టర్ కౌలూరి .ప్రసాదరావు తమ యూనియన్ సభ్యుడు కావటం ఎంతో గర్వకారణమని,ఆర్టీసీలో గుర్తింపు అసోషియేషన్ ఎన్.ఎమ్.యు.ఎ. నాయకులు హర్షధ్వానాలతో ప్రశంసించారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శుల సెంట్రల్ కమిటీ సమావేశం సోమవారం విజయవాడలో జరిగింది. ఆ సభలో పాల్గొన్న ఎన్.ఎమ్.యు.ఎ.ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు,అధ్యక్షుడు టి.రమణా రెడ్డి ప్రసాదరావు బహుముఖ ప్రజ్ఞకి అభినందిస్తూ, శాలువా, మెమొంటోలు,పూలమాలతో సత్కరించారు.కండక్టరుప్రసాదరావు, జంగారెడ్డిగూడెండిపోకి,డిపార్ట్ మెంటుకి,యూనియన్ కి వన్నె తెచ్చారని సభకి వచ్చిన సభ్యులందరూ కొనియాడారు. కండక్టర్ ప్రసాద్ కుమరిన్ని అవార్డులు,సత్కారాలతో విజయపథంలో పయనించాలని, ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.



### విద్యాసంస్థలు జననివాసలు మధ్య ఉన్న....

# సాయి దుర్గా వైన్స్ మద్యం షాపు అక్కడ నుండి తొలగించండి

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 21 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండల కేంద్రంలో ఎం ఆర్ ఓఎక్సైజ్ అధికారులు పోలీస్ అధికారుల నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కి వినతిపత్రం అందజేసిన విద్యాసంస్థల యాజమాన్యలు పౌరసంఘాలు ఎస్ఎఫ్ఐ సిఐటియు నాయకులు కంచికచర్ల మండల కేంద్రంలో ఉన్న హీరో హొండా షోరూం శ్రీ చైతన్య సంస్కృతి స్కూల్ కెవిఆర్ పారామెడికల్ విద్యాసంస్థలు జన సంచార కూడలిలో మద్యం షాపులు పెట్టవద్దని పట్టణ పౌర సంఘాల నాయకులు విద్యాసంస్థల యాజమాన్యం ఎస్ఎఫ్ఐ సిఐటియు నాయకులు ఎక్సైజ్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం. సోమేశ్వరరావు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి గోపినాయక్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల కళాశాలకు వెళ్లే




విద్యార్థులు వందల సంఖ్యలోఈ కూడలి మీదుగా వెళ్లి వస్తుంటారని ఇటువంటి చోట మద్యం షాపులు ఏర్పాటు చేయడం మంచిదికాదన్నారు ప్రజలను ఇబ్బందులకు గురిచేసే ప్రదేశంలో మద్యం షాపు ఏర్పాటు చేయకుండా చర్యలు చేపట్టాలని ఎక్సైంజ్ అధికారులు తహశీల్దార్ పోలీస్ డిపార్ట్మెంట్ నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్యకి తదితరులకు వినతి పత్రాలు అందజేశామన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా నాయకులు ఎం. సోమేశ్వరరావు,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జ గోపినాయక్ కుర్ర పద్మ ,కె.వి పారామెడికల్ ఇన్స్టిట్యూట్ కె.వి కృష్ణ,సంస్కృతి స్కూల్ కరస్పాండెంట్ రమేష్ హస్సేన్ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విలేఖరుల రక్షణకు చర్యలు తీసుకోవాలి

### జిల్లా ఎస్పీని కోరిన ఏపీఈజేయు నాయకులు

**హిందూపురం అక్టోబర్ 21సూర్య న్యూస్** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ వి. రత్నను సోమవారం



ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ మరియు జర్నలిస్ట్ యూనియన్ గౌరవాధ్యక్షుడు కొట్లపల్లి బాబా, జిల్లా అధ్యక్షుడు మకాన్దార్ ఇమ్రాన్ అలీ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రా నాయక్, జిల్లా కార్యదర్శి శెక్షావలి, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అసువులు బాసిన పోలీసు అమరవీరులకు ప్రగాఢ సానుభూతి మరియు నివాళులు తెలిపారు. పాత్రికేయుల సమస్యలపై మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను నియంత్రించే బాధ్యత ప్రభుత్వం మరియు పోలీసు శాఖపై ఉందని, సమజా అభిరుద్దికి నిరంతరం పాటుపడే పాత్రికేయుల మాన, ప్రాణ, రక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. నిజాలను బయటపెట్టే క్రమంలో పాత్రికేయులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటారని, కొన్ని సందర్భాలలో ప్రత్యర్థుల ద్వారా బెదిరింపులు, దాడులు జరుగుతాయని, వీటన్నింటినీ లెక్కచేయకుండా నిర్భయంగా వార్తలను వెలుగులోకి తెచ్చే పాత్రికేయుల రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలో ఇటువంటి సంఘటనలు ఎక్కడా జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, పోలీసు శాఖ పాత్రికేయులకు పూర్తి సహకారం అందించాలని వారు కోరారు.

### కోరం లేక మండల

# సర్వసభ్య సమావేశం వాయిదా

**గోరంట్ల అక్టోబర్ 21 సూర్య న్యూస్** గోరంట్ల మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో సోమవారం ఎంపీపీ ప్రమీల మూర్తి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ




సమావేశం కోరం లేక వాయిదా వేసిన సంఘటన చోటుచేసుకుంది. మండలంలో 22 మంది ఎంపీటీసీలకు గాను కేవలం 6 మంది మాత్రమే సభ్యులు హాజరయ్యారు.అయితే 8 మంది ఉండాల్సి ఉండగా మరో ఇద్దరి కోసం దాదాపు గంటకు పైగా అధికారులు ఫోన్ల ద్వారా సమావేశానికి రావాలని నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది.అయితే చివరకు కోరం లేకపోవడంతో ఎంపీడీవో నరేంద్ర కుమార్ మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం ఉదయం 10:30 గంటలకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు, అయితే సమావేశానికి జడ్పిటిసి పాలే జయరాం నాయక్,వైస్ ఎంపీపీ నాగభూషణ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ డాక్టర్ భాషా, ఎంపీడీవో నరేంద్ర కుమార్, తహసిల్దార్ మారుతి, విద్యుత్ శాఖ ఏ ఈ బాలకృష్ణ నాయక్,తో పాటు ఐసిడిఎస్ సూపర్వైజర్లు సర్పంచులు పాలసముద్రం, ఒడిగేపల్లి, మల్లాపల్లి, గుంతపల్లి, కమ్మవారి పల్లి, రెడ్డిచెరువు పల్లి ఎంపీటీసీలు మాత్రమే హాజరయ్యారు.

## పోలీసుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ



**చాగల్లు అక్టోబర్ 21 సూర్య న్యూస్ :** కొవ్వూరు మండలానికి సమీపనా ఉన్న చాగల్లు మండలంలోని చాగల్లులో పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని సోమవారం ఎస్సై కే నాగేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించబడింది ఈ సందర్భం గా చాగల్లు జడ్పీ హైస్కూల్ హెచ్ఎం పి వీర్రాజు ,ఉపాధ్యాయులతో కలిసి ప్రభుత్వ హై స్కూల్ విద్యార్థులతో అమరులైన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించి ర్యాలీ నిర్వహించడంతోపాటు మానవహారం ఏర్పచ్చి వారి త్యాగాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోలీసులు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఘనంగా మలికిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

# పుట్టినరోజు వేడుకలు







**నంద్యాల టౌన్ అక్టోబర్ 21 సూర్య న్యూస్** ప్రజానాయకుడు మలికిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (రాజన్న) పుట్టినరోజు వేడుకలు నంద్యాల బొమ్మల సత్రం కార్యాలయం నందు కార్యకర్తలు అభిమానులమధ్య ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా "రాజన్న" అభిమానులు సురేష్, మోహన్ ,మాట్లాడుతూ రాజన్న లాంటి నాయకుడు మన నంద్యాల పట్టణంలో ఉండడం మన పట్టణం ప్రజలు చేసుకున్న అదృష్టం అంటూ ప్రశంసలు కురిపించారు ఎవరైనా నాయకుడు తెలిసిన వారికి మాత్రమే అండగా నిలబడతామని కానీ మా మనసున్న కుటుంబం సాయం అని తన గడప తొక్కిన ప్రతి ఒక్కరికి లేదనకుండా సాయం చేయడం లో "మలికిరెడ్డి" కుటుంబానికే చెల్లిందని అటువంటి వారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం అనేది బాధ్యతగా తీసుకున్నామని మలికిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్న పుట్టినరోజు అంటే మా ఇంటిలో పండగల చేస్తామని తెలిపారు విశేషం ఏది ఏమైనా "రాజన్న"లాంటి నాయకుడు ఈ నంద్యాల లో ఉండడం అదృష్టంగా భావించాలని ఆయన ప్రశంసలకు కురిపించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు,నంద్యాల ఎన్డీఏ నాయకులు మరియు సభ్యులు అభిమానులు సామాన్య ప్రజలు పాల్గొన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన

# ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య



**జగ్గయ్యపేట అక్టోబర్ 21 సూర్యన్యూస్** నియోజకవర్గంలోని వత్సవాయి మండలం, చిన్నమోదుగు పల్లి గ్రామానికి చెందిన బొజ్జ వెంకటేశ్వరరావు మోకాల్లు ఆపరేషన్ కారణంగా విజయవాడలోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే తాతయ్యను సహాయం కోరగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ 2,17,200 ముందస్తుగా ఎల్ఓసీని మంజూరు చేయించారు.సోమవారం ఎమ్మెల్యే బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు.లబ్ధిదారులు తాతయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నూకల కుమార్ రాజా,పులమోలు కోటేశ్వరరావు, ఏలూరి వెంకటేశ్వరరావు, కట్టా తిరుపతయ్య, లింగం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలప్పుడే రాజకీయాలు చేయండి

### ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా విధులు నిర్వహించండి

### ప్రజావసరాల తీర్చడం మీ కర్తవ్యం...సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేర్చడం మీ బాధ్యత

### కోవూరు రైతాంగ అవసరాల కోసం వెంటనే నీళ్లు విడుదల చేయండి: ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు అక్టోబర్ 21సూర్య న్యూస్** ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక నాయకులతో సమన్వయం చేసుకుంటూ








అధికారులు పని చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. కోవూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజా సమస్యలు ఆలకించారు. వివిధ శాఖలకు సంబంధిన మండల స్థాయి అధికారులు తమ శాఖల పరిధిలో జరిగే కార్యకలాపాలకు సంబంధించి వివరాలను సభలో ప్రస్తావించారు. మినీ అసెంబ్లీ సమావేశాలను తలపించేలా జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పలు సంస్థాగత సమస్యలపై స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులను ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో గృహ నిర్మాణాలలో జరిగిన అవినీతి, అక్రమాలపై సమాధానం చెప్పాలని లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజ గోపాల్ రెడ్డి హౌసింగ్ ఏ ఇ పై ప్రశ్నల వర్షం కురిపించారు. గుంతలమయమై వున్న రోడ్ల దుస్థితి మరియు ఆక్రమణలు, అనధికార విద్యుత్ కోతలపై సమాధానం చెప్పాలని సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలని సభ్యులు పట్టు పట్టారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి జోక్యం చేసుకొని సభ్యులను శాంతింప చేశారు.మండల సాగునీటి రంగ పురోగతి వివరిస్తూ నవంబర్ 1 వ తేదీన జరిగే జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం అనంతరం కలెక్టర్ ఆదేశాల తరువాత రైతాంగానికి నీళ్లు విడుదల చేస్తామన్న ఇరిగేషన్ ఎఇ ప్రకటించడంతో సభ్యులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అవసరమైతే తాను కలెక్టర్ తో మాట్లాడుతానని కోవూరు నియోజకవర్గ పరిధిలోని 12, 500 ఎకరాలకు ముందుగా సాగు నీరు విడుదల చేయాలని ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కీలకమైన రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆరోగ్యం, విద్య, ఇరిగేషన్, విద్యుత్, వ్యవసాయం తదితర శాఖలకు చెందిన అధికారులలో చాలా మంది బదిలీలలో భాగంగా కొత్తగా వచ్చి వున్నారని స్థానిక పరిస్థితులపై అవగాహన పెంచుకొని స్థానిక నాయకులతో సమన్వయం చేసుకొని పని చేయాలని సూచించారు. ప్రజలతో మమేకమై ప్రభుత్వం గ్రామీణ ప్రాంత రైతులు సబ్సీడీలు, పేదలకు లబ్ది చేకూర్చే పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు చేరువై వాటి ద్వారా ప్రజలకు మేలు జరిగేలా కృషి చేయండి. మీ కేమైనా సమస్యలుంటే నా దృష్టికి తీసుకురండి. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రజలకు చేర్చే దిశగా పని విధి నిర్వహణలో మెరుగైన పనితీరు కల్పించాలని కోరారు. రాజకీయాలనేవి ఎన్నికల వరకేనని ప్రజలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలలో అధికారులతో సహకరించాలని వైసిపికి చెందిన ప్రజా ప్రతినిధులకు హితవు పలికారు. మండల పరిషత్ అధ్యక్షురాలు తుమ్మల పార్వతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వైస్ ఎంపిపి సాయి లక్ష్మి, జెడ్పిటిసి శ్రీలత, తహసీల్దార్ నిర్మలానంద బాబా, ఎంపిడిఓ శ్రీహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### చంద్రన్న మదర్సా నవీన విద్యా పథకంపై

# ముస్లిం మైనారిటీల హర్షం వ్యక్తం

### సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్,మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్,ఆలూరు తాలూకా ఇంఛార్జి వీరబ్రద్ర గౌడ్ కు కృతజ్ఞతలు

**హొళగుంద అక్టోబర్ 21 సూర్య న్యూస్:** ముస్లిం మైనార్టీల విద్యార్థులకు మేలు చేకూర్చేలా చంద్రన్న మదర్సా నవీన విద్యా పథకంను ప్రత్యేకంగా అమలు చేయడంపై



మండల ముస్లిం మైనార్టీలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెదేపా ముస్లిం మైనార్టీ నాయకుడు అబ్దుల్ సుభాన్, సిబిఎన్ ఆర్మీ మోయిన్, తదితరులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చంద్రన్న మదర్సా నవీన విద్యా పథకం ద్వారా రాష్ట్రంలోని గుర్తింపు పొందిన 185 మదర్సాలలో విద్యావాలంటీర్లు నియామకం చేపట్టి ముస్లిం మైనార్టీల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. అదేవిధంగా ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో ఉర్దూ భాష ఉపాధ్యాయులను, విద్యావాలంటీర్లను నియమించడం ద్వారా ఉర్దూ భాషలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుతుందని వారన్నారు. ఒక్కో మదర్సాకి ముగ్గురు విద్యావాలంటీర్ల చొప్పున నియమించనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించడం ముస్లిం సమాజం హర్షించదగ్గ విషయమన్నారు.తెదేపా ప్రభుత్వం, మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్, ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జి వీరభద్ర గౌడ్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తెదేపా ప్రభుత్వంలోనే మైనారిటీల అభివృద్ధి సాధ్యమని వారన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు మౌలానా షాకీర్, అబ్దుల్ రెహమాన్, సుభాన్,ఖైసర్,ఆమీన్, టైలర్ తన్వీర్,అబుజర్, ఇస్మాయిల్, జుమ్మా సలీం, అల్తాఫ్,ఖాజాభై,షాలీ జావీద్, తదితర ముస్లిం మైనారిటీ యువత తదితరులు పాల్గొన్నారు.

### రాజమండ్రి జిల్లా కలెక్టరేట్

# అర్జీల పరిష్కారం

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 21సూర్య న్యూస్:** అర్జిదారులు నేరుగా సంబంధిత అధికారులను కలసి అర్జీ అందచేస్తారని, వాటిపై అధికారులు మార్జినల్ రిమార్క్ పేర్కొంటూ ప్రతిపాదించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్



సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఇతర అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, ప్రతి సోమవారం ప్రజల నుంచి వివిధ శాఖలకు చెందిన అంశాల పై, సమస్యలు పరిష్కారం కోసం అర్జిలను ఇచ్చేందుకు రావడం జరుగుతోందని అన్నారు. ఇందులో చాలా సమస్యలు గ్రామ స్థాయి లోనే పరిష్కారం లభిస్తుందన్నారు. క్షేత్ర స్థాయిలో సిబ్బంది తమకి వొస్తున్న ఫిర్యాదుల పరిష్కారం కోసం అంకిత భావంతో వ్యవహరించాలని సూచించారు. ఇందులో భాగంగా వొచ్చే వారం పిజిఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న వ్యక్తుల సమస్య తెలుసుకుని, సంబందించిన అధికారి, సిబ్బందితో మాట్లాడి, సమస్య పరిష్కార మార్గాలు, ఏ విధంగా చర్యలు తీసుకోవాలని వంటి సమగ్ర వివరాలు మార్జిన్ రిమార్క్ లో పేర్కొంటూ వివరణ ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఒకే ఫిర్యాదు తిరిగి తిరిగి రావడం వంటి వాటిని రాకుండా అధిగమించడం సాధ్యం అవుతుందన్నారు. రెవెన్యూ 58, పోలీస్ 23, పంచాయతీ రాజ్ 16, వ్యవసాయ శాఖ 10, ఇతర శాఖలు 37 వచ్చాయని తెలిపారు. ఆన్లైన్ లో 134, ఆఫ్ లైన్ లో 10 అర్జీలు స్వీకరించినట్లు తెలియ చేశారు.అర్జీలు స్వీకరించిన జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డి ఆర్వో జి నరసింహులు, ఆర్డి టూరిజం వి. స్వామి నాయుడు,డి సి వో ఆర్. శ్రీరాములు నాయుడు, జిల్లా మేనేజర్ (సి ఎస్) టి. రాధిక, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పున్నమి ఘాట్‌లో సోను గ్యాంగ్ హల్చల్..!

### ఈ పూరి అరుణ్ కారుపై మాజీ ఎమ్మెల్యే జోగి రమేష్ స్టిక్కర్..?...సోను గ్యాంగ్ పై రౌడీ షీట్ ఓపెన్ చేయాలి

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న భవానిపురం పోలీసులు

**విజయవాడ అక్టోబర్ 21 సూర్య న్యూస్** ఆదివారం రాత్రి సుమారు ఒంటిగంట సమయంలో సోను గ్యాంగ్ లొ కీలక సభ్యుడు ఈ పూరి అరుణ్ మరియు సోనూ గ్యాంగ్ ప్రధాన అనుచరుడైన మణికంఠ(కిట్టు) వీరిద్దరూ కార్లలో ఎమ్మెల్యే, ఎంపీ స్టిక్కర్లు వేసుకొని, పోలీస్ సైరన్ వేసుకొని మద్యం మత్తులోభారీ కేడ్లను గుద్దుకుంటూ ఒక మహిళ బండిని కూడా గుద్దినట్లు సమాచారం.వెంటనే సమాచారం అందుకున్న భవానిపురం ఎస్ఐ ఆనంద్.వెంకట రాస్తారని చేరుకొని అరుణ్ ని ప్రశ్నించారు, జోగి రమేష్ అనుచరున్ని నన్నే ప్రశ్నిస్తావా అని పోలీసులపై తిరగబడ్డ ఈపూరి అరుణ్. గతంలో అరుణ్ అనే వ్యక్తి గన్నవరం ఎయిర్పోర్ట్ లో పనిచేసే మానేసినట్టు తెలుస్తోంది అతని వద్ద ఉన్న వోక్స్వగన్ ఏపీ 39 ఆర్ ఎన్ 18 నెంబర్ గల కారు పై మాజీ ఎమ్మెల్యే జోగి రమేష్ స్టిక్కర్ ఎందుకు ఉందని, పోలీసు సైరన్ వేసుకొని హడావుడి సృష్టించడం ఏమిటని ప్రశ్నించిన భవానిపురం పోలీసులపై మణికంఠ అలియాస్ కిట్టు, బోండా ఉమా అనుచరునని నన్నే ప్రశ్నిస్తావా అంటూ పోలీసులు పై తిరగబడ్డ ఘటన ఇక్కడ చోటు చేసుకుంది. రాత్రి ఒంటి గంట సమయంలో రాగవరపు చైతన్య, సాతుపాటి అరవింద్ (సోను)కూడా సంఘటన స్థలంలోనే ఉండి పోలీసులతో వాగ్వేదానికి దిగినట్లుతెలుస్తోంది. ఈ




సంఘటనని సీరియస్గా తీసుకున్న భవానిపురం పోలీసులు.అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో బబ్బూరి గ్రౌండ్స్ లో మద్యం సేవించి వాహనాలు నడపడం కార్లకు పోలీసు సైరన్ లు వేసుకోవడం ఎమ్మెల్యే ,ఎంపీ స్టిక్కర్లు ,పోలీసు సైర్లు వేసుకున్నారు ఏమిటి అని ప్రశ్నించిన భవానిపురం పోలీసులు పైన తిరగబట్టం తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న భవానిపురం సీఐ ఉమామహేశ్వరరావు.ఈ పూరి అరుణ్ కారుపై వైయస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే జోగి రమేష్ స్టిక్కర్ ఉన్నది. గొల్లపూడిలో నివాసం ఉండే అరుణ్ కారుపై మాజీ ఎమ్మెల్యే స్టిక్కర్ వేసుకుని తిరుగుతుండటం భవానిపురం పోలీసులకి మరియు ట్రాఫిక్ పోలీసులకి ఇది కనపడలేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి స్టిక్కర్లన్నీ రాగవరపు చైతన్య ఎమ్మెల్యే ఎంపీ స్టిక్కర్ల తయారు చేస్తాడని గతంలో చిత్తూరు పోలీసులు అతన్ని అరెస్టు చేసి తీసుకు వెళ్లినట్లు కూడా వార్తలు వచ్చాయి. సాతుపాటి అరవిందు కుమార్ఏ (సోను) మణికంఠఏ (కిట్టు) ఈపూరి అరుణ్ ఇలాగ వందల సంఖ్యలో ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ నకిలీ స్టిక్కర్లు కార్లపై అంటించుకుని కార్లపై అంటించుకొని ,పోలీస్ సైరన్ వేసుకుంటూ తిరుగుతున్న గాని బెజవాడ పోలీసులు పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని వాదనలు బలంగా వినపడుతున్నాయి.

సూర్య
మంగళవారం 22 అక్టోబర్, 2024

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని

# కూటమి ప్రభుత్వం అమలు చేయాలి

**జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర ధర్నా**

**సూపర్ సిక్స్ మోసమంటూ జిల్లా చీఫ్ డాక్టర్ విశ్వేశ్వర రెడ్డి ధ్వజం**

**రాజమహేంద్రవరం (సిటీ )అక్టోబర్ 21సూర్య న్యూస్:** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని జిల్లా కాంగ్రెస్








కమిటీ, జిల్లా మహిళా కాంగ్రెస్ విభాగం, నగర కాంగ్రెస్ కమిటీ సంయుక్తంగా డిమాండ్ చేసింది.పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి పిలుపు మేరకు సోమవారం స్థానిక ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ప్రాంగణంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ టీకే విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇంటింటికి డప్పు కొట్టి సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని నమ్మబలికి తీరా అందులో ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు.సూపర్ సిక్స్ మోసమని ధ్వజమెత్తారు.స్త్రీ శక్తి పథకం కింద ప్రతి మహిళకు రూ 1500, బడికెళ్ళే ప్రతి పిల్లలకు ప్రతి విద్యార్థికి రూ 15 వేలు, నిరుద్యోగ యువతకు నెలకు 3000 వేలు ఇస్తామని సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీలను ఏం చేశారని ప్రశ్నించారు.ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీ ఎప్పుడు అమలవుతుందని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు వాలంటీర్లకు పదివేల జీతం పెంచుతామని చెప్పిన కూటమి పార్టీ లు అందుకు విరుద్ధంగా వాలంటీర్ల వ్యవస్థనే తొలగించడం మోసం కాదా అని ప్రశ్నించారు. మహిళలకుఉచిత బస్సు సౌకర్యం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రతి నియోజకవర్గం నుంచి వెయ్యి పోస్టు కార్డుల ఉద్యమానికి శ్రీకారం చుడతామని వెల్లడించారు. పీసీసీ అధికార ప్రతినిధి అమర్ జహా బేగ్ మాట్లాడుతూ ఎన్డీయే కూటమి మద్యం పై చూపే మక్కువను మహిళల ఉచిత బస్సు సౌకర్యంపై చూపడం లేదని ఆక్షేపించారు.ఉచిత ఇసుక అని ప్రకటించిన కూటమి ప్రభుత్వం వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని అమలు చేసి తన హామీని నిలబెట్టు కోవాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ దేవుడెరుగు, కనీసం సింగిల్ రన్ కూడా ఈ ప్రభుత్వం చేయలేక పోతోందని ఆక్షేపించారు. ఈ సందర్భంగా నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలేపల్లి మురళి మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం హామీలు ఇవ్వడం తప్ప హామీలు నెరవేర్చడానికి జంకుతుందని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ ఉచిత బస్సు హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం అమలు చేసిందని అన్నారు.ఈ సందర్భంగా ఆందోళన కారులు పల్లె వెలుగు బస్సులను కొంత సేపు ఆపు చేసి నిరసన వ్యక్తం చేశారు.

## ఎస్ ఆర్ ఐ టి కళాశాలలో

# ప్రాంగణ ఎంపికలు



**ప్రొద్దుటూరు అక్టోబర్ 21 సూర్య న్యూస్** రూరల్ పరిధిలో సాయి రాజేశ్వరీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో బెంగుళూరుకు చెందిన కారిజో ఎడిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారు బిటెక్ ఫైనలియర్ అన్ని బ్రాంచుల వారికి మరియు ఎంబిఏ వారికి నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో బిజినెస్ డెవలప్మెంట్ అసోసియేట్ ఉద్యోగాలకు నిఖిత (ఈఈఈ), సనార్పిన్ (సిఎస్ఈ), ముఖేష్ (సిఎస్ఈ), దివ్యశ్రీ (ఈసిఈ), కౌసర్ నయూమ్, సంధ్య, గైబున్నీసా బేగమ్ (ఎంబిఏ), మొత్తం ఐదు మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఎంపికైన వారికి సంవత్సరానికి 4 లక్షల వేతనం ఇవ్వబడుతుందని టిపిఓ సునీల్ చెప్పారు. ఈ సంధర్భంగా ఉత్యగాలకు ఎంపికైన విద్యార్థులకు ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరెడ్డి, హెచ్ఓడిలు, అధ్యాపకులు అభినందించారు.

## మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున కి

# ఘనంగా సన్మానం

**ప్రొద్దుటూరు అక్టోబర్ 21 సూర్య న్యూస్** స్థానిక పట్టణం గాంధీ పార్కు నందు ఆదివారం ఉదయం సద్భావన సేవా సమితి మరియు మన ప్రజా సేవా సమితి సంయుక్తంగా మున్సిపల్ కమిషనర్ నూతన బాధ్యతలు స్వీకరించే సందర్భముగా మల్లికార్జున కి



సత్కారంచేశారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో మురికి కాలువలో చెత్తను ప్యాకెట్లుగా చుట్టి కాలంలో వేయడం అలాగే చిన్నచిన్న వ్యాపారస్తులు జ్యూస్ ప్యాకెట్లు టీ కప్పులు కవర్లు అట్టలు ఇవన్నీ మురికి కాలువల్లో వేయడం వలన మురికి నీరు పోలేక దోమలు పట్టణంలో ఎక్కువ ఉత్పత్తి అవుతున్నాయి పట్టణ ప్రజలు సహకరించి సాయంత్రం పూట గాంధీ రోడ్ లో మున్సిపల్ బండి వస్తుంది చెత్తను బండిలో వేయాలని కోరారు అలాగే పట్టణంలో కుక్కల బెడద ఎక్కువ ఉన్నందువల్ల వాటి నివారించేందుకు ప్రణాళిక సిద్ధం చేశాము అని తెలిపారు మున్సిపాలిటీ సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మన ప్రజా సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్ సద్భావన సేవాసమితి గౌరవ అధ్యక్షులు పుల్లారెడ్డి. పట్టణ అధ్యక్షులు అల్లా బకాష్. ఉపాధ్యక్షులు లక్ష్మిరెడ్డి. ప్రధాన కార్యదర్శి సుబ్బారావు. సహాయ కార్యదర్శి చంద్రశేఖర్. కింగ్ బాషా మరియు కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అశువులు బాసిన....

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ధి**

**కర్నూలు అక్టోబర్ 21సూర్య న్యూస్** విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు



చిరస్మరణీయమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ధి తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం లో పోలీసు అమరవీరులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ధి గారు, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా , జిల్లా ఎస్పీ బిందు మాధవ్ , జాయింట్ కలెక్టర్ బి.నవ్య ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రజలకు రక్షణ కల్పిస్తూ ప్రాణాలు కోల్పోయిన పోలీసు అధికారుల ధైర్యసాహసాలు, దేశభక్తి మరియు విధేయతలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని గౌరవిస్తారన్నారు. దేశ , రాష్ట్ర సరిహద్దు అంతర్గత భద్రత రక్షణలో పోలీసులు ప్రతిరోజూ సవాళ్లను ఎదుర్కొంటున్నారన్నారు. దేశ భద్రత కోసం పగలు, రాత్రి అనే తేడా లేకుండా విధి నిర్వహణలో ప్రాణాలను ఫణంగా పెడుతూ, ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారన్నారు. పోలీసుల త్యాగాలు రాబోయే తరాలకు స్ఫూర్తినిచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తుందన్నారు. దేశ , రాష్ట్ర సరిహద్దుల్లో పోలీసులు విధి నిర్వహణలో ప్రాణ త్యాగాలు చేస్తూ ముందుకు పోవడం గర్వకారణమన్నారు.జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులను స్మరించుకుంటూ నివాళు అర్పిస్తూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. దేశవ్యాప్తంగా విధినిర్వహణలో అశువులు బాసిన పోలీసులను స్మరిస్తూ, ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం జరుగుతుందన్నారన్నారు. భారత్-చైనా సరిహద్దుల్లోని

ఆక్స్యయ్ చిన్ ప్రాంతంలో 16 వేల అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మధ్యన ఉన్న హాట్ స్ప్రింగ్స్ వద్ద



విధులు నిర్వహిస్తూ ప్రాణాలను కోల్పోయారని, ఆ రోజు నుండి అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. దేశ సరిహద్దుల్లోనే కాదు, అంతర్గతంగా





ప్రతి రాష్ట్రంలో , జిల్లాలలో, గ్రామాలలో ప్రజల భద్రత దృష్ట్యా పోలీసులను ఏర్పాటు చేసుకున్నామన్నారు. అన్ని వ్యవస్థల కంటే పోలీసు వ్యవస్థలో పని చేయడం చాలా కష్టతరమని, 24 గంటలు పని చేయాల్సి ఉంటుందన్నారు. రోడ్డు ప్రమాదాలు, ఫైర్, ఏదైనా ప్రాణ నష్టం జరిగినప్పుడు వెంటనే స్పందించేది పోలీసులేనన్నారు. ప్రజల, ధన, మాన , ప్రాణాలను కాపాడడంలో ఎటువంటి సంకోచం లేకుండా పోలీసులు ముందుకు వెళతారని, అటువంటి పోలీసుల త్యాగాలను గుర్తు చేసుకోవడం, అమరులకు నివాళులు అర్పించడం మనందరి బాధ్యత అన్నారు. ప్రజలకు అండగా ఉంటూ, భద్రత కల్పించడానికి మేము ఉన్నామనే భరోసా పోలీసుల ద్వారా ఏర్పడుతుందన్నారు. పోలీసుల త్యాగ నిరతిని ఈ రోజు మనం గుర్తు చేసుకోవాలసిన భాధ్యత మన అందరి పై ఉందన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఎటువంటి సమస్యలున్నా, సహాయం కావాలన్నా అండగా ఉంటామన్నారు.జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ 1959 సంవత్సరం అక్టోబరు 21 వ తేదీన భారత్ - చైనా సరిహద్దు లథఖ్లోని హాట్ స్ప్రింగ్ వద్ద పోలీసు పెట్రోలింగ్

పహారాలో ఉన్నటువంటి 10 మంది %జవాన్% జవానుల పై శత్రువులు దాడి చేయగా, ధైర్యసాహసాలతో వారి పై ప్రతి



దాడి చేస్తూ పోరాడి వీరమరణం పొందారన్నారు. స్వాతంత్ర్యం తరువాత దేశభద్రత కోసం పోలీసులు ప్రాణాలు అర్పించిన మొట్టమొదటి సంఘటన అన్నారు. ఆ రోజు వాళ్ళు చేసిన త్యాగాలను గుర్తించి , గౌరవించి, దేశ వ్యాప్తంగా అమరవీరుల దినోత్సంను అక్టోబర్ 21వ తేదిన జరుపుకుంటూ అమరవీరులకు శ్రద్ధాంజలి నిర్వహిస్తున్నామన్నారు. ఒకరి కోసం చేసే త్యాగం ఉన్నతమైనదైతే ప్రజారక్షణ కోసం చేసే త్యాగం మహెూన్నతమైనదన్నారు. దేశ , రాష్ట్ర భద్రతకు పోలీసులు పగలనక, రాత్రి అనక విధి నిర్వహణలో ప్రజల శ్రేయస్సుకై ప్రాణాత్యాగం చేస్తున్నారన్నారు. అమరవీ రులను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకుంటూ పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటున్నామన్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి సమస్యలను పరిష్కరించడం మరియు వారి కష్టాలకు అండగా నిలబడుతున్నామన్నారు. జిల్లా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామన్నారు.దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన 216 మంది పోలీసులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ, నివాళులర్పించి 2 నిమిషాల పాటు మౌనం పాటించారు.అనంతరం అమర వీరుల కుటుంబ సభ్యులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కలెక్టర్, ఎస్పీ శాలువతో సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో హెూంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ ఎం. మహేష్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డిఎస్పీలు బాబు ప్రసాద్, శ్రీనివాసాచారి, శ్రీనివాస రావు, పోలీసు వేల్ఫేర్ డాక్టర్ స్రవంతి, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు,సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు,పోలీసు అమరవీరుల కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

## గోరంట్లలో రెండు దుకాణాలలో

# భారీ-చోరీ

**గోరంట్ల అక్టోబర్ 21 సూర్య న్యూస్** పట్టణంలో వరుస చోరీలు జరుగుతూనే ఉన్నాయి, దొంగలు పైకప్పు కు రేకులు వేసిన దుకాణాలే టార్గెట్గా చేసుకొని దొంగతనాలు చేస్తూ పోలీసులకు సవాల్ విసిరుతున్నారు, ఆదివారం రాత్రిలో పట్టణంలోని మెయిన్ రోడ్డుకు



ఆనుకొని ఉన్న చిత్రావతి నది ఒడ్డున గల షానా్వజ్ ఎంటర్ప్రైజెస్ దాదా పీర్ మోటార్ మెకానిక్ షాపులో దాదాపు 5 లక్షల విలువగల నాలుగు కొత్త మోటార్లు ఫ్యాన్లు వైర్ కాల్స్ కొళాయిలు ఇతర సామగ్రి ని పైకప్పుకు రేకులు తొలగించి ఎత్తుకెళ్లిన సంఘటన చోటుచేసుకుంది, దీంతో బాధితుడు దాదా పీర్ ఉదయం షాపు తెరవడానికి రాగా పైకప్పు కు వేసిన రేకు తొలగించి,సామగ్రి ఎత్తుకెళ్లడంతో పోలీసులకు సమాచారం అందించాడు, పక్కనే గల కలీం టీ స్టాల్ లో దాదాపు 26 వేల విలువగల సిగరెట్లు,2 వేల విలువ గల కూల్ డ్రింక్స్ తో పాటు కొంత నగదును షటరు కు వేసిన తాళాలు పగలగొట్టి లోపలికి వెళ్లి ఎత్తుకెళ్లారు, దీంతో సిఐ బోయ శేఖర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు, అయితే క్లూస్ టీం ద్వారా దర్యాప్తు చేపట్టామన్నారు.రేకుల పైకప్పు దుకాణాలే టార్గెట్గా చేసుకొని గోరంట్ల పట్టణంలో వరుస చోరీలు జరుగుతున్నాయని పోలీసులు రాత్రి వేళల్లో గస్తి నిర్వహించి కొత్త వ్యక్తులపై నిఘా ఉంచాలని దుకాణదారులు కోరుతున్నారు.

# జోరువానలోను పల్లెపండగ

**పల్లె పండుగతో పల్లె రూపురేఖలలో మార్పు**

**సీతారామపురం మండలంలో సిసి రోడ్లుకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శంకుస్థాపన**

**ఉదయగిరి అక్టోబర్ 21 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకం గా చేపట్టిన పల్లెపండుగ కార్యక్రమం ద్వారా పల్లెలలో రూపులేఖలు మారుతున్నాయని ఉదయగిరి



శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు.జోరువాన లోను పల్లె పండుగ కార్యక్రమం నిర్విరామంగా జరిగింది. సోమవారం సీతారామపురం మండలంలో గుండుపల్లి గ్రామంలో 27.50 లక్షల రూపాయలతో, సీతారామపురం బీసీ కాలనీలో 10 లక్షల రూపాయలతో, సీతారాంపురంలోని రజక కాలనీ మరియు బెస్త కాలనీలలో 22 లక్షల రూపాయలతో, ఏనుగుల వారి కొట్టాలు గ్రామంలో 18 లక్షల రూపాయలతో, బసినేనిపల్లి ఎస్.ఆర్ నగర్ గ్రామాలలో 23 లక్షల ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్లకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారి చేతుల మీదుగా శిలాఫలకాలను ఆవిష్కరించి, భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ఆదేశాలతో ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు పల్లె పండుగ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామసభల ద్వారా వచ్చిన పనులను గుర్తించి వాటి అభివృద్ధి కోసం శంకుస్థాపనలు చేశామని, పంచాయతీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని గత ప్రభుత్వం పంచాయితీలను గాలికి వదిలేసిందని,మన ప్రభుత్వం గ్రామ సభలను నిర్వహించి వాటి ద్వారా వచ్చిన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీతారామపురం మండల తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు స్మార్ట్ టచ్ ఫోన్స్, ల్యాప్ టాప్ ను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

**కర్నూలు అక్టోబర్ 21 సూర్య న్యూస్** దివ్యాంగులకు చేయూతను అందించేందుకు ముగ్గురు దివ్యాంగులకు టచ్ ఫోన్స్, ఒకరికి ల్యాప్ టాప్ ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పంపిణీ చేశారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో దివ్యాంగులకు స్మార్ట్ టచ్ ఫోన్స్, ల్యాప్ టాప్ ను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల అవసరాలకు అనుగుణంగా ఇంటర్మీడియట్ చదువుతున్న జి.మోహన్, ఎం.వేణు, ఎం.చందు ముగ్గురికి స్మార్ట్ టచ్ ఫోన్ లను, డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న అంధురాలు అయినా రేవతికి ల్యాప్





టాప్ ను విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అందచేస్తున్నామని తెలిపారు. వీటిని వినియోగించుకుని ఇంకా ఉన్నత చదువులు చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులను రయిస్ ఫాతిమా పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

సూర్య



# శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం

**శాంతిభద్రతలతోనే అభివృద్ధి సాధ్యం :ఎస్పై నవీన్ కుమార్**

**జీలుగుమిల్లి అక్టోబర్ 21 సూర్య న్యూస్** విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) ను జీలుగుమిల్లి



మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పై నవీన్ కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘవిద్రోహశక్తులచే పోరాడి చనిపోయిన పోలీస్ పోలీసు అమర వీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్పందించి ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించడంలో ఎల్లప్పుడు పోలీస్ శాఖ ముందు ఉంటుందని అన్నారు. శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉండటమే ప్రధాన కారణమని అన్నారు. అనంతరం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని,శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారాని ఎండ,వాన,పగలు,రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగల్ని కూడా త్యజించి, ప్రజల కోసం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలని సైతం పణంగా పెట్టి సంఘ విద్రోహశక్తులచే పోరాడి వీరమరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి,గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది , ఉపాధ్యాయులు, స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### పంచాయతీ వారోత్సవాలు భాగంగా గాడాలలో

# ఘనంగా పల్లె పండుగ కార్యక్రమం

**ఎన్ ఆర్ జి ఎస్ నిధులు 40 లక్షల రూపాయల అంచనా వ్యయం**

**తూర్పుగోదావరి/ కోరుకొండ అక్టోబర్ 21 సూర్య న్యూస్:** జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాజానగరం నియోజకవర్గం కోరుకొండ







మండలం గాడాల గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఎన్ ఆర్ జి ఎస్ నిధులు 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులు మరియు సిసి డ్రైన్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులతో పాటు ప్రభుత్వ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు , ప్రజలు పాల్గొన్నారు.


# అతి త్వరలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయింపు

**నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (NARA) నాయకులకు తెలియజేసిన**

**సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**

**జర్నలిస్టుల హక్కుల సాధనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కి వినతి పత్రం అందజేసిన నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ఎన్.ఏ.ఆర్.ఏ) నాయకులు**

**అమరావతి అక్టోబర్ 21సూర్య న్యూస్** జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతూ జర్నలిస్టుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపడానికి అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక జర్నలిస్టు అసోసియేషన్..అతి తక్కువ కాలంలో భారత దేశంలోనే ఎక్కువ



సభ్యులను కలిగిన అసోసియేషన్ గా నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ గుర్తింపు పొందింది. జర్నలిస్టుల సంక్షేమానికి ఎన్నో రకాల పోరాటాలు చేసినా కూడా జర్నలిస్టుల బ్రతుకుల్లో ఎలాంటి మార్పు లేకపోవడంతో జర్నలిస్టుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిపోయింది.. జర్నలిస్టుల సంక్షేమానికి “జర్నలిస్టుల కార్పొరేషన్”, జర్నలిస్టులపై దాడులు అరికట్టడానికి కఠిన చట్టాలను ఏర్పాటు చేస్తేనే ఫలితం ఉంటుందన్న ఉద్దేశంతో నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రతిపక్ష పార్టీల నాయకులను కలిసి జర్నలిస్ట్ కార్పొరేషన్ ఏర్పాటు, జర్నలిస్టుల పై దాడుల నిరోధక కమిటి, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే వరకు నిరంతరం పోరాటానికి సిద్ధమయింది. ఈ నేపథ్యంలోనే జర్నలిస్ట్ సోదరులకు జరుగుతున్న అన్యాయాన్ని వారి కష్టాలను దృష్టిలో పెట్టుకొని 28 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్ర బాబు ఆదేశాల మేరకు నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ఎన్.ఏ.ఆర్.ఏ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ని కలసి జర్నలిస్ట్ కార్పొరేషన్ ఏర్పాటు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయింపు, తదితర డిమాండ్ల పరిష్కారం కోసం వినతి పత్రాన్ని నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై మీరు చేసే అవిశ్రాంత పోరాటానికి సమాచార శాఖ మంత్రిగా నా మద్దతు ఎప్పుడూ ఉంటుందని ఎన్.ఎ.ఆర్.ఎ నాయకులకు తెలియచేసారు. పత్రికా స్వేచ్ఛ ప్రతీ సమాజానికి, వ్యక్తి జీవనానికి అత్యంత కీలకమైనది. ఆ దేశంలో కానీ, సమాజంలో కానీ పత్రికా స్వేచ్ఛను నియంత్రించడమంటే ఆ సమాజాన్ని అంధకారంలోకి నెట్టివేయడమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం జర్నలిస్టులకు సంక్షేమం రక్షణ కల్పించి జర్నలిస్టులకు పూర్తి న్యాయం చేస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకుంటుందని, త్వరలో అర్హత గల జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయింపు చేస్తామని సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలియజేశారు. జర్నలిస్ట్ కార్పొరేషన్ ఏర్పాటు, జర్నలిస్టుకు ఇళ్ల స్థలాల కేటాయింపుకు సానుకూలంగా స్పందించిన సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కు ఎన్.ఎ.ఆర్.ఎ నాయకులు కృతజ్ఞతలు తెలియచేసారు. సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ని కలసిన వారిలో నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఉమెన్స్ వింగ్ నేషనల్ ప్రెసిడెంట్ మద్దినేని మానస, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు మక్కెన సురేంద్రబాబు, విజయ్ భాస్కర్ రెడ్డి, ఖాదర్ వలీ, రెడ్డి నరేంద్ర, జయరాజు, పి వెంకటేశ్వర్లు, కోటయ్య, జయప్రకాష్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, రహీం, ఆనందయ్య ఉన్నారు.

# పేదల ఆకలి కడుపు నింపడమే తెలుగుదేశం ప్రభుత్వ ధ్యేయం

**పేదల ముఖంలో చిరునవ్వుతోనే రాష్ట్రానికి శ్రీరామరక్ష**

**ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని**

**కూటమి పాలనలో ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

**చిన్న గొట్టిగల్లు అక్టోబర్ 21 సూర్య న్యూస్** పేదల ఆకలి కడుపు నింపడమే తెలుగుదేశం ప్రభుత్వ ధ్యేయం అని పేదల







ముఖంలో చిరునవ్వుతోనే రాష్ట్రానికి శ్రీరామరక్ష కూటమి పాలనలో ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ఈ సందర్భంగా సోమవారం చంద్రగిరి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రగిరి 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం పొందుతున్న రోగులు ఆకలితో ఉండకూడదని, భోజనం కొరకు ఇబ్బందులు పడకూడదని కూటమి పాలనలోని సంక్షేమ ప్రభుత్వం భోజన పథకాన్ని ఏర్పాటు చేసిందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ముందుగా చంద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రానికి విచ్చేసిన మండల నాయకులతో కలిసి విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని కి సూపరింటెంట్ డాక్టర్ అరుణ వైద్య సిబ్బందితో కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం వినాయక స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రిబ్బన్ కత్తిరించి ఉచిత భోజన పథకాన్ని ప్రారంభించారు. పులివర్తి నాని మా పెద్దాయన చంద్రబాబు, చిన్నబాబు లోకేష్ లు చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం 30 పడకల ఆసుపత్రిని 50 పరకాల ఆసుపత్రిగా మార్చి మెరుగైన వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసి... మృతి చెందిన వారి కుటుంబ సభ్యులు పోస్టుమార్టం తిరుపతిలో ఆలస్యం అవుతున్నదని, వారి ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో చంద్రగిరిలో నూతనంగా పోస్టుమార్టం గదిని ప్రారంభించారు. అంతేకాకుండా సోమవారం నుంచి చంద్రగిరి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులకు ఉచితంగా ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, సాయంత్రం భోజనం పథకాన్ని ప్రారంభించారు. అంతేకాకుండా వైద్యం పొందుతున్న రోగులకు స్వయంగా భోజనం పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి. తెలుసుకొని. ప్రజల సంక్షేమం కోసం పెద్దాయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆసుపత్రులలో భోజన పథకానికి రూపకల్పన చేసినట్లు ఆయన తెలియజేశారు. అంతేకాకుండా రోగుల కోసం రుచికరమైన వంటలతో భోజనాలను అందించడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. రోగులు సమయానికి భోజనం చేసి తగిన వైద్యాన్ని పొంది ఆరోగ్య వంతులుగా ఇండ్లకు చేరుకోవాలన్న ప్రభుత్వ ఆకాంక్షను ఆయన తెలియజేశారు అంతేకాకుండా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్త నాని ప్రజలకు హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో చిన్నగొట్టిగల్ ఎర్ర వారి పాలెం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిపో సెంటర్లో రోడ్డుపై గుంటలు,బురదమడుగులు

**జగ్గయ్యపేట అక్టోబర్ 21 సూర్యన్యూస్** స్థానిక బస్సు డిపో సెంటర్ వద్ద,రోడ్డు పక్కన మున్సిపల్ నీటిసరఫరా పైప్ లైన్ నుండి నీరు గతవారం రోజులుగా లీక్ అవుతుంది. దీని



వల్ల మెయిన్ రోడ్ మీద గుంట పడింది. ఆ ప్రాంతం అంతా లీకైన నీరు నిలిచి బురదమడుగును తలపిస్తుంది. నిలిచినీరు వల్ల వాహనాల వెళ్ళేటప్పుడు ప్రక్కన వెళు_న్న పాదచారులమీద,వాహనచోదకుల మీద చింది పడుతున్నాయి. ద్విచక్ర వాహనాలు గుంటల వల్ల రాక పోకలు సాగించడం కష్టంగా మారింది. మున్సిపల్ అధికారులు పైప్ లైన్ లీకేజీలను అరికట్టాలని,ఆర్ అండ్ బీ వారు రోడ్ కు మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

### పలు అభివృద్ధి కార్యక్రమాలు శ్రీకారం చుట్టిన

## ఎమ్మెల్యే సతీమణి వసుంధర దేవి

**చిలమత్తూరు (రూరల్), అక్టోబర్ 21 సూర్య న్యూస్ :** జూనియర్ కళాశాల కు కంప్యూటర్స్ జిరాక్స్ ప్రింటర్ లను మన హిందూపురం శాసనసభ్యులు నందమూరి







బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి హెరిటేజ్ కంపెనీ వారి తరఫున జూనియర్ కళాశాలకు పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ మంచి చదువుకొని మన హిందూపురం యొక్క ప్రతిష్టను ఇంకా మునుముందుకు తీసుకువెళ్లాలని మునుపటి కంటే ఈసారి ఇంకా ఉత్తీర్ణత శాతం పెంచాలని కళాశాల ప్రిన్సిపల్ కు మరియు విద్యార్థులకు తెలియజేశారు. అదేవిధంగా టేకులోడ్ క్రాస్ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల నందు ఫ్యాన్లు కూడా పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా గురుకుల పాఠశాలకు కాంపౌండ్ వాల్ కు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఎమ్మెల్యే సతీమణి వసుంధర దేవి టిడిపి మండల కన్వీనర్ రంగారెడ్డి, జనసేన పార్టీ మండల కన్వీనర్ చిన్న ప్రవీణ్, బిజెపి మండల కన్వీనర్ హరి ప్రసాద్ రెడ్డి మరియు టిడిపి సీనియర్ నాయకులు నందీశప్ప, జడ్పిటిసి అనూష, అశ్వర్థప్ప ,అంజినప్ప జనసేన జిల్లా కార్యదర్శి ఏవి రమణ, అగ్గి శ్రీనివాసులు, జగదీష్ ,సోమశేఖర్ ,మూర్తి, నాగేంద్రబాబు, నరేంద్ర , బేకరీ గంగాధర్, జి నారాయణస్వామి, పాతచామలపల్లి,ఆటో రామంజి, రఫిక్, రహమతుల్లా,టిడిపి నాయకులు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పోలీస్ అమరవీరులకు ఘన నివాళులర్పించిన

## జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 21సూర్య న్యూస్** అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రజాప్రతినిధులుదేశ రక్షణ, సమాజ భద్రత కోసం సాయుధ దళాలు, పోలీసు సిబ్బంది అహర్నిశలు విధులు నిర్వహిస్తున్నారని విధినిర్వహణలో



అశువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పేర్కొన్నారు. సోమవారం పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కాకినాడ పాత జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ విక్రాంత్ పాటిల్, కాకినాడ ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, అడిషనల్ ఎస్పీ ఎంజేవీ.భాస్కర రావు, ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్.శ్రీనివాస రావు, తదితరులు పుష్పగుచ్ఛాలు ఉంచి అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ 1959, అక్టోబరు 21న ఇండో–టిబెటన్ సరిహద్దులో దేశ రక్షణ విధులు నిర్వహిస్తూ చైనా సైనికుల దాడిని వీరోచితంగా ఎదిరించి ప్రాణాలు కోల్పోయిన సీఆర్పీఎఫ్ పోలీస్ వీరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశంలో ఏటా అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. నిత్యం మనకు రక్షణ కల్పిస్తూ ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకోవడం మనందరి బాధ్యతఅన్నారు. విధి నిర్వహణలో అమరులైన వారి స్ఫూర్తితో ప్రతి పోలీసు అధికారి, ప్రతి పౌరుడు దేశం కోసం తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన తెలిపారు. ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ అమరులైన ఎంతోమంది త్యాగదనుల ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. పోలీస్ శాఖ రేయింబవళ్లు చేస్తున్న ఈ కృషికి ప్రజలందరూ తప్పని సరిగా సహకారం అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ పట్టుదల, ఓర్పు, సహనం, సాహసం, త్యాగాలకు మారుపేరుగా పోలీస్ దళాలు నిలుస్తున్నాయన్నారు. అసాంఘిక శక్తులను అరికట్టేందుకు పోలీసులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడుతున్నారన్నారు. 2023, సెప్టెంబర్ 1 నుంచి 2024, ఆగస్టు 31 వరకు దేశంలో 216 మంది, రాష్ట్రంలో ఇద్దరు విధి నిర్వహణలో అశువులు బాసారని వారి త్యాగాలు మరువలేనివని ఎస్పీ విక్రాంత్ పాటిల్ పేర్కొన్నారు. పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్నరాజప్ప మాట్లాడుతూ దేశం కోసం సరిహద్దుల్లోనే కాకుండా దేశం లోపల కూడా సాయుధ బలగాలు, పోలీసులు సేవలందిస్తున్నారన్నారు. అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయించి వారికి ప్రభుత్వం నుంచి పట్టాలు ఇవ్వాలని నిర్ణయించడం జరుగుతుందన్నారు. ఎంతోమంది త్యాగదనులు దేశ సరిహద్దుల్లో తమ ప్రాణాలు అర్పించారన్నారు. మన కోసం ఎంతో త్యాగం చేస్తున్నారని అదేవిధంగా పోలీస్ అధికారులు శాంతిభద్రతలను కాపాడడంలో రాత్రింబవళ్లు పనిచేస్తున్నారన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించడం జరిగిందని ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ, పెద్దాపురం డీఎస్పీలు రఘువీర్ విష్ణు, కె.శ్రీహరిరాజు ఇతర పోలీసు అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎరుకల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్టేట్ కమిటీ సమావేశం

**దొంగ సర్టిఫికెట్లు పొందడంపై తగిన చర్యలు**

**రాజమహేంద్రవరం రూరల్ అక్టోబర్ 21 సూర్య న్యూస్:** ధవలేశ్వరం లో జరిగిన సమావేశంలో కుంభా రాంబాబు అధ్యక్షతన పనిచేస్తున్న ఎరుకల సంక్షేమ సంఘంలో స్టేట్ కమిటీ నుండి అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ మానుపాటి మాట్లాడుతూ. ఎరుకల కులాలకు అనేక విధాలుగా అన్యాయం జరుగుతుందని అందులో భాగంగా దొంగ ఎరుకల నకిలీ సర్టిఫికెట్లు ఎక్కువగా ఉన్నాయని కొన్ని సంచార జాతులు వారు తమ నిజమైన కులాన్ని దాచి వారు ఎరుకల గిరిజన జాతికి చెందినవారు అని చెప్పి ప్రభుత్వాన్ని మోసం చేస్తూ వారు దొంగ సర్టిఫికెట్లు పొందుతున్నారని దీనిపై తగిన చర్యలు తీసుకోవడానికి ఎరుకల సంఘాలన్నీ ఐకమత్యంగా పనిచేయాలని కోరడం జరిగినది ఈ సమస్యల పైన మన హక్కుల పైన ఒక ఉమ్మడి



కార్యాచరణ ఏర్పాటు చేయాలని కోరగా ఎస్టీ ఎంప్లాయిస్ సంఘం నుంచి సంఘ అధ్యక్షులు సంఘీభావం తెలియజేయడం అదేవిధంగా కోనసీమ జిల్లా అధ్యక్షులు మానుపాటి గోవింద్ వారి సంఘీభావాన్ని తెలియజేశారు అదేవిధంగా కాకినాడ జిల్లా అధ్యక్షులు భారత వీరబాబు మాట్లాడుతూ వారి జిల్లాలో జరుగుతున్న అన్యాయాలను ఖండిస్తూ వారి సంఘీభావం తెలియజేశారు అదేవిధంగా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సమతం చిన్నపాపారావు మాట్లాడుతూ మనమంతా ఐక్యంగా పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉందంటూ అన్ని సంఘాల్ని కలుపుకుంటూ ముందుకు వెళ్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా సెక్రటరీ సంఘటాల వెంకటరమణ , స్టేట్ సెక్రటరీ గాడా శ్రీను స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సింగం శ్రీను , రామచంద్రపురం మండల పెద్దలు పాల్గొన్నారు.

# పోలీస్ అమర వీరులకు జోహార్

**అమరవీరుల ప్రాణ త్యాగం భావితరాలకు స్ఫూర్తి**

**ప్రజారక్షణకై పోలీసుల సేవలు, త్యాగాలు , స్ఫూర్తిదాయకం**

**ఏలూరు అక్టోబర్ 21 సూర్య న్యూస్** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాన్ని ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద గల పోలీస్ పరేడ్ గ్రౌండ్







నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరు రేంజ్ ఐజీ జి వి జి అశోక్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ,ఏలూరు జిల్లా జడ్జి పురుషోత్తం, జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి , జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ జాయింట్ కలెక్టర్ పి . ధాత్రి రెడ్డి, జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ శ్రీ ఎన్ సూర్యచంద్రరావు , డిఎస్పీ శ్రీ డి శ్రావణ్ కుమార్ గారు ఏఆర్ అదనపు ఎస్పీ ఎన్ఎస్ఎస్ శేఖర్ , ఏ ఆర్ డిఎస్పీ శ్రీహరిఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవం నేపథ్యంలో ఏలూరు పోలీస్ పెరడు గ్రౌండ్ నందు పోలీస్ కవాతుల నిర్వహించి స్మృతి పేరెండును పోలీసు అధికారులు నిర్వహించారు. దేశంలో నెలకొని ఉన్న ఉగ్రవాదం, తీవ్రవాదం , మతతత్వ శక్తులు, అసాంఘిక శక్తుల బారి నుంచి ప్రజలను కాపాడడంలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి పోలీస్ అధికారులు శ్రద్ధాంజలి ఘటించారు. ఏలూరు రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జీవీజీ అశోక్ కుమార్ మాట్లాడుతూ రోజు రోజుకు పోలీస్ శాఖ విధులు సవాలుగా మారుతుందని కేసులు దర్యాప్తులను ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని అలాంటి వాటిని ఎదుర్కొంటూ అవిశ్రాంతంగా పోరాడుతూ శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసులు ఎనలేని సేవలు చేస్తూ ప్రాణ త్యాగాలు చేస్తున్నారని అన్నారు.అమరవీరుల త్యాగాలను నెమరు వేసుకుంటూ వారి ఆశయ సాధనలో పోలీస్ శాఖ ముందుకు వెళుతూ వారి సేవల స్ఫూర్తితో సేవలు కొనసాగిస్తామన్నారు. 1959 చైనా సరిహద్దులోని లడక్ ప్రాంతం వద్ద సిఆర్పిఎఫ్ భారత జవాన్లపై చైనా మిలటరీ దళాలు మూకుమ్మడిగా దాడి చేసి పదిమంది జవాన్లను ఓర్పకోత కోశారన్నారు ఆనాటి నుండి అక్టోబర్ 21వ తేదీని అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా కొనసాగితే వారికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నామన్నారు. ఏడాది దేశంలో 216 మంది పోలీసులు అమరులయ్యారని మన రాష్ట్రంలో ఇద్దరు అమరులయ్యారని అన్నారు. పోలీసుల విధులలో ప్రజలను భాగస్వామ్యం చేయడానికి అవగాహన సదస్సులు విద్యార్థులకు వ్యాచారచన పోటీలు రక్తదాన శిబిరాలు ఈనెల 30వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ దేశభద్రత ప్రజారక్షణకై పోలీసులు సేవలు త్యాగాలు చిరస్మరణీయమని, నిత్య స్ఫూర్తిదాయకమని అన్నారు. జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ దేశ రక్షణలో సైన్యం పాత్ర ఎంతో కీలకమైందని నేడు మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామంటే పోలీసులు తమ విధులను సమర్ధవంతంగా శక్తివంచన లేకుండా నిర్వహించడం వల్లే జీవించగలుగుతున్నామని స్పష్టం చేశారు. అమరులైన పోలీసు వీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నామన్నారు వారి సేవలు ఎనలేనివని కొనియాడారు. రోజురోజుకు పెరిగిపోతున్న నేరాలను అదుపు చేయడంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని వారి కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు అంటూ ప్రశంసించారు. ప్రజలు పోలీసుల విధులకు సహకరించాలని సూచించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి పురుషోత్త కుమార్ మాట్లాడుతూ పోలీసులు ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటూ తమ విధులను నిర్వర్తిస్తున్నారని అన్నారు వారి సేవలో వెళ్ళలేనివని కొనియాడారు. జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ పోలీసు శాఖలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబ సభ్యులను కంటికి రెప్పలా కాపాడుతామని వారి యోగ క్షేమాలు ఎప్పటికప్పుడు తెలుసుకొని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఆగిరిపల్లి కానిస్టేబుల్ గంధం నరేంద్ర ను అల్లరి ముకలు దాడిలో మరణించిన మనందరి మనసులు కలిచివేసిందని, ఆవేదన కలిగించిందన్నారు. పోలీసు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని వారి సంక్షేమానికి వివిధ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామన్నారు వివిధ జాతీయ బ్యాంకులు ద్వారా పోలీస్ సిబ్బందికి ఇన్సూరెన్స్ కూడా చేయించడం జరుగుతుందన్నారు. గతంలో భీమా మొత్తాన్ని 70 లక్షలు ఉండగా నేడు కోటి రూపాయల వరకు దానిని పెంచడం జరిగిందన్నారు సాధారణ మరణం కూడా ఇన్సూరెన్స్ విభాగంలోకి తీసుకురావడం జరుగుతుందని స్పష్టం చేశారు. దేశం మొత్తం మీద అమరవీరులైన 216 మంది మరల పేర్లను జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ ఎన్.సూర్యచంద్రరావు గారు చదివి వినిపించారు. అమరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి విచారించి శ్రద్ధాంజలి ఘటించారు. అధికారులందరూ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి అమరులకు రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. జిల్లా పోలీస్ శాఖ నిర్మించిన అమరుల స్థూపం వద్ద జిల్లా పోలీస్ యంత్రాంగమంతా శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ ఏడాది అనారోగ్యంతో మరణించిన డి నరసింహారావు, ఎస్సై 1321 టి చంద్ర రావు, ఏ ఆర్ హెచ్ సి 1626,ఎస్ వెంకటేశ్వరరావు ఏ ఆర్ హెచ్ సి 4300టి వెంకటేశ్వరరావు, పిసి 2676,డి మధు కుమార్, పిసి2539 పోలీసు కుటుంబ సభ్యులకు జ్ఞాపకలను అధికారులు అందజేశారు. నగరంలోని వివిధ కాలేజీల విద్యార్థులతో పోలీసు అధికారులు సిబ్బంది కలిసి నగరంలో ర్యాలీ నిర్వహించి ఫైర్ స్టేషన్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి దాత్రి రెడ్డి అదనపు ఎస్పి ఎన్ సూర్యచంద్రరావు, ఏ ఆర్ అదన ఎస్పి ఎన్ ఎస్ ఎస్ శేఖర్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ,, ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ వై.వి రమణ ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, డి సి ఆర్ బీ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ఏ, ఆర్ ఆర్ ఐ పవన్ కుమార్ పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ న్యాయం చేయండి

**విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు**

**పామిడి అక్టోబర్ 21 సూర్య న్యూస్** పెద్దవడుగురు మండలంలోని ముప్పాల గుత్తి గ్రామంలో ఘటనపై సమాచారం తెలపటంతో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్



మెంబర్ క్షేత్రస్థాయి విచారణ చేశారు. ఈ సందర్భంగా సాకే గోవింద్ మాట్లాడుతూ దళిత వర్గానికి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సకాలంలో న్యాయం జరిగేలా చూడాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు,ఆయా కేసుల పరిష్కారానికి అధికారులు తీసుకున్న చర్యలు,బాధితులకు అందించాల్సిన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీల పైన దాడులు జరుగుతున్న ఉక్కు పాదం మోపి జీవోలు తీసుకురావాలని దాడులు చేసిన వారి వెంటనే అరెస్టులు చేసిన తర్వాతే ఇంట్రాగేషన్ చేయాలని వాళ్ళని బయట ఉంచడం వల్ల క్రైమ్ బలోపేతం అయ్యే అవకాశాలు చాలా ఉన్నాయి అందుకు దానికి సంబంధించిన అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని బాధితునికి రక్షణ కూడా కల్పించాలని ఆంజనేయులు వినతిపత్రం అందించడం జరిగింది .ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోడ్రన్ కమిటీ మెంబర్ సాకే గోవింద్ డిమాండ్ చేశారు.

## అపోలో హాస్పిటల్స్ మేనేజ్మెంట్ కిడ్నీ ట్రాన్స్ప్లాంట్ డాక్టర్స్ బృందంచే

# జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అధికారికి అభినందనలు

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 21 సూర్య న్యూస్** అపోలో హాస్పిటల్స్ కాకినాడ లో ఈమధ్య ముగ్గురికి బ్రెయిడెడ్ జరిగి చనిపోయిన వారి అవయవాలు ముగ్గురికి కాకినాడ లోను మరియు ఇంకొక ముగ్గురికి విశాఖపట్నం అపోలోహాస్పిటల్స్ నందు పేషెంట్ కు లివర్, విశాఖపట్నం కేర్ హాస్పిటల్స్ నందుగల రోగికి, కిడ్నీ అపోలో కిమ్స్ హాస్పిటల్స్ నందు అమర్చుటకు గ్రీన్ ఛానల్ ద్వారా విశాఖపట్నం హాస్పిటల్స్ కు చేర్చుటకు సహకరించిన సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్ ను అపోలో హాస్పిటల్స్, కాకినాడ సీఈఓ ఐ వి రమణ, డి జి ఎం జి వి ఆర్ మూర్తి కాకినాడ అపోలో హాస్పిటల్స్ ప్రముఖ అబ్డోమినల్ ఆర్గాన్ ట్రాన్స్ప్లాంట్ సర్జన్ డా. జి వి రావు, కిడ్నీ స్పెషలిస్ట్ డా. సి హెచ్ అనిల్ కుమార్, ట్రాన్స్ప్లాంట్ మత్తుడాక్టర్ డా. ప్రగాఢ నాగేశ్వరరావు, యూరోలాజిస్ట్ డా. సి హెచ్ కరుణాకర్ రెడ్డి, అందరూ కలిసి కాకినాడ పోలీస్ సూపరింటెండెంట్ ఆఫీసుకు వచ్చి మొమెంటో మరియు పూలగుత్తి ఇచ్చి సత్కరించడం జరిగింది. సెప్టెంబర్ నెల చివరలో మరియు అక్టోబర్ మొదటి వారంలో మూడు సార్లు బ్రెయిన్ డెడ్ పేషెంట్స్ అవయవ దానం జరగగా మూడు సార్లు అపోలో హాస్పిటల్స్ ట్రాన్స్ప్లాంట్ డాక్టర్స్ డా. జి వి రావు బృందం చే అవయవాలను ఇక్కడ ఒకరికి కిడ్నీ అమర్చి రెండవ కిడ్నీ, మరియు లివర్ ను విశాఖపట్నం ఆసుపత్రులకు చేర్చుటకు అపోలో హాస్పిటల్ ట్రాన్స్ప్లాంట్ సస్త్ర చికిత్స నిపుణులు డా. జి వి రావు మరియు వైద్య బృందం ఇక్కడ ఒక కిడ్నీ అమర్చి రెండవ కిడ్నీ విశాఖపట్నం అపోలో హాస్పిటల్స్ నందు వేరొకరికి అమర్చుటకు అపోలో హాస్పిటల్స్ శస్త్రచికిత్సా నిపుణులు ఇక్కడ ఆపరేషన్ పూర్తిఅవగానే రెండవ కిడ్నీ తీసుకొని విశాఖపట్నం బయలుదేరుటకు మరియు కాకినాడ అపోలో



హాస్పిటల్స్ వైద్యుల బృందం చే విశాఖపట్నం అపోలో నందు కిడ్నీ వేరొకరికి సర్జరీ చేసి తిరిగి రావడం జరిగింది. ఈ కిడ్నీ సర్జరీ కాకినాడ అపోలోలో చేసి రెండవ కిడ్నీ విశాఖ పట్నం తరలించుటకు సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్ ని అడగగానే మూడు సార్లు ఈ గ్రీన్ ఛానల్ ద్వారా అవయవాలు విశాఖపట్నం చేర్చుటకు అవయవాలు ఉన్న అంబులెన్సుకు పోలీస్ ఎస్కార్ట్ వెహికల్ అమర్చి విశాఖపట్నం ఆసుపత్రులకు చేర్చుటకు సహకరించిన సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్ ని ఈ డాక్టర్స్ బృందం మరియు అపోలో సీఈఓ వ్యక్తిగతంగా సత్కరించి అభినందనలు తెలియచేసారు. ఈ కిడ్నీలు మరియు లివర్ గ్రీన్ ఛానల్ ద్వారా పోలీస్ ఎస్కార్ట్ వాహనం ఇవ్వడం ద్వారా రెండు గంటలలో ఈ అవయవాలు విశాఖపట్నం చేర్చడం జరిగింది. మూడు సార్లు జరిగిన ఈ గ్రీన్ ఛానల్ ద్వారా అవయవాలు అమర్చిన పేషెంట్స్ అందరు బాగా కోలుకున్నారు. ఈ గ్రీన్ ఛానల్ అమర్చడం ద్వారా అవయవాలు తొందరగా చేరడం వలన విశాఖపట్నం లో కిడ్నీ అమర్చుకొన్నవారు చాలా తొందరగా కోలుకున్నారు. ఈ అవయవదానం చేసిన వారి కళ్ళు (కార్నియా) కాకినాడ బాదం బాలకృష్ణ ఐ బ్యాంకు కు ఇవ్వడం జరిగినది సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్ అపోలో హాస్పిటల్స్ కాకినాడ ట్రాన్స్ప్లాంట్ డాక్టర్స్ బృందాన్ని ఇదే సందర్భంలో అభినందించారు. ఇదే సందర్భంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఉచిత విద్య శిభిరం ఏర్పాటు చేయాలనీ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్ అపోలో హాస్పిటల్స్ డాక్టర్లును యాజమాన్యాన్ని కోరగా అపోలో యాజమాన్యం మరియు అపోలో వైద్యులు పోలీస్ వారికీ వారి కుటుంభం సభ్యులుకు ఉచిత ఆరోగ్య శిభిరం నిర్వహించుటకు వారు తేదీ తెలపాలని ఉచిత విద్య శిభిరం నిర్వహించుటకు తమ సమ్మతిని తెలిపారు. త్వరలో ఆరోగ్య శిబిరం నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తామని ఎస్ పి ఆఫీస్ స్పెషల్ బ్రాంచ్ డి ఎస్ పి కోటేశ్వరరావు తెలిపారు. ఈ అభినందన సభలో అపోలో హాస్పిటల్స్ డి జి ఎం జి వి ఆర్ మూర్తి మరియు యూనిట్ సీఈఓ ఐ వి రమణ పాల్గొన్నారు.

# ఎయిడ్స్ మహమ్మారిని తరిమేద్దాం -డాక్టర్ ఖ్యాతి

**నిశ్శబ్ద విప్లవాన్ని చేదిద్దాం - కోర్ సంస్థ ప్రతినిధి తులసి**

**వ్యాధి బాధితులను మానవత్వంతో ఆదరిద్దామంటూ హిత భోద**

**చిన్నగొట్టిగల్లు అక్టోబర్ 21 సూర్యన్యూస్:** సమాజాన్ని పట్టిపీడించే ఎయిడ్స్ మహమ్మారిని తరిమేద్దామని ఎంపీడీవో అమర్నాథ్ అన్నారు. సోమవారం భాకారపేట జడ్పీహై స్కూల్ లో కోర్ సంస్థ ప్రతినిధులు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ



సందర్భంగా డాక్టర్ ఖ్యాతి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి హెచ్ఐవి వైరస్ వల్ల సోకుతుందన్నారు. క్షణకాల ఆవేశానికి గురైన ఎంతో మంది యువతీ యువకులు ఎయిడ్స్ వ్యాధి బారిన పడి తమ జీవితాలను భుగ్గిపాలు చేసుకుంటున్నారని ఆమె తన ఆవేదనను వ్యక్తం చేశారు. విద్యార్థులకు కౌమార దశలోనే వ్యాధుల పట్ల అవగాహన కల్పించేలా పాఠ్య భోధనలు ఉండాలన్నారు.ఎయిడ్స్ వ్యాధి భాదితులకు ప్రభుత్వం మెరుగైన వైద్య సదుపాయాలతో పాటు, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. హెడ్ మాస్టర్ శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యాధులు పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులు గురించి వివరించారు. పరిసరాల శుభ్రత తో పాటు వ్యక్తి గత శుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు కోర్ సంస్థ ప్రతినిధి తులసి మాట్లాడుతూ అసురక్షితమైన లైంగిక విధానాలను విడనాడి, ఈ వ్యాధిగ్రస్తుల రక్తమార్పిడిని,వారికి వాడిన సిరంజిలను వాడకుండా ఇతరులు జాగ్రత్త పడాలన్నారు. హెచ్ ఐ వి బాధితులు క్రమ రహిత జ్వరం తోను, విరేచనాలతోను, బరువు తగ్గడం వంటి లక్షణాలును కలిగి ఉంటారన్నారు.ఎయిడ్స్ వ్యాధి భాదితులు పట్ల ఇతరులు అసహ్య పడకుండా మానవతా దృక్పథంతో వ్యాధిగ్రస్తులను ఆదరించాలని ఆమె మానవత్వాన్ని ప్రదర్శించేలా పలువురికి హితోపదేశం చేశారు. సమాజంలో చాప కింద నీరులా వ్యాపిస్తున్న ఈ నిశ్శబ్ద విప్లవాన్ని ఛేదించడానికి ప్రతి ఒక్కరూ కండోమ్లను తప్పకుండా వాడాలని కోరారు. ఈ కార్యక్రమం లో హెచ్ ఎం శివకుమార్, మహిళా పోలీస్ నసీబ్ జాన్ కోర్ సంస్థ ప్రతినిధులు శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక రవాణా అవకతవకలు జరిగినట్లు అయితే వారిపై

# చట్టపరమైన చర్యలు

**జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు**



**రాజమహేంద్రవరం ( సిటీ) అక్టోబర్ 21సూర్య న్యూస్:** ఉచిత ఇసుక రవాణా నేపథ్యంలో ఎటువంటి అవకతవకలు జరిగినట్లు గుర్తించినా, గుర్తింపు ఇవ్వని రీచ్ లలో త్రవ్వకాలు జరిపినా అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 16 రీచ్ లలో ఇసుక త్రవ్వకాల కోసం అనుమతులు మంజూరు చేశామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ రిచ్ పాయింట్స్ వద్ద యంత్ర పరికరాలు ఉపయోగించరాదని స్పష్టంగా ప్రకటనలో పేర్కొనడం జరిగింది. బోట్స్ మ్యాన్ సొసైటి సభ్యులకు చెల్లించాల్సిన రుసుము చెల్లించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తెలిపారు. త్రవ్వకాలు చార్జీలు , ఆసీలు వసూళ్లు, ర్యాంపు చార్జీలు అంటూ నగదు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో అటువంటి ఘటనలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించడం జరగదని తెలియ చేశారు. ఇప్పటికే 44 బోట్స్ మ్యాన్ సొసైటి లకి అనుమతి ఇవ్వడం జరిగిందనీ, మరో 75 కు అనుమతులు జారీ చేసి, నిబంధన ప్రకారం ఇరిగేషన్ అధికారులు ఆధ్వర్యంలో బోట్స్ మ్యాన్ లకి కేటాయింపు జరిపే ప్రక్రియ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ఉచిత ఇసుక పాలసీ అమలు విధానంలో ట్రాక్టర్ల కు అనుమతులు ఇస్తున్నామని, అయితే జిల్లా యంత్రాగం గుర్తింపు ఇచ్చిన ప్రాంతాలలో మాత్రమే అనుమతులు పరిమితులు లోబడి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించాలన్నారు. ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేసే విధానం లో ఇల్లు నిర్మాణం, మరమ్మత్తులు పనులు కోరకు మాత్రమే తీసుకొని వెళ్ళాలి తప్ప నిలవకోసం పట్టుకుని వెళ్లడం దంప్పింగ్ కోసం తీసుకొని వెళ్లరాదని జెసి చిన్న రాముడు పేర్కొన్నారు.

**ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు జోహార్లు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**


**కాకినాడ అక్టోబర్ 21సూర్య న్యూస్** కాకినాడలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ అక్టోబర్ 21 పురస్కరించుకునే పోలీస్ అమరవీరుల దినోత్సవం ఎస్పి విక్రమ్ పాటిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పాల్గొని అమరవీరుల స్థూపం వద్ద పూలదండలతో అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రపంచమంతా నిద్రలో ఉంటే మీరు మేల్కొని శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎండా వాన సైతం లెక్కచేయకుండా పనిచేసే ప్రజల కోసం జీవించి సమాజ యోగక్షేమాల కోసం తమ ప్రాణాలను సైతం రుణప్రాయంగా విడిచిన త్యాగమూర్తు లైన పోలీస్ అమరవీరులకు జోహార్లు అర్పిస్తున్నామని ఆయన సంతాపం సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ యంత్రాంగం, కుంచె రాజా తదితరులు పాల్గొన్నారు.


## విశ్వహిందూ ధర్మ పరిరక్షణ అధ్యక్షులు....

# కంబాల శ్రీనివాసరావు సేవలు అద్భుతం

**కంబాల నాయకత్వంలో బీజేపీ పార్టీ మరింత బలోపేతం...రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు వేటుకురి సూర్యనారాయణ రాజు**

**తూర్పుగోదావరి /గోకవరం అక్టోబర్ 22 సూర్య న్యూస్:-** భారతీయ జనతా పార్టీ సభ్యత్వ సేకరణలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు సేవలు అద్భుతమని, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేటుకురి సూర్యనారాయణ రాజు అన్నారు. సోమవారం స్థానిక తంటికొండ రోడ్డులోని సీఎండీ కే ఎస్ పీవీ లే అవుట్ కార్యాలయానికి విచ్చేసి కంబాల





శ్రీనివాసరావుని కలిసి అభినందించారు. తొలిత ఆయనను కంబాల శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు ఘనస్వాగతం పలికి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు బీజేపీ సభ్యత్వ సేకరణ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్ని , అయన వ్యక్తిగతంగా 17వేల 800 సభ్యత్వాలు నమోదు చేసినందుకుగాను భారతీయ జనతా పార్టీ తరపున కంబాల శ్రీనివాసరావుని ప్రత్యేకంగా అభినందించడానికి ఇక్కడికి రావడం జరిగిందిన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రతి ఆరు సంవత్సరాల ఒకసారి సభ్యత్వ సేకరణ కార్యక్రమం నిర్వహిస్తూ ఉంటుందని, సెప్టెంబర్ రెండవ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మొదటి సభ్యత్వం స్వీకరించడం ద్వారా ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 17 లక్షల 80 వేలు సభ్యత్వాలు నమోదు కావడం జరిగిందని వెల్లడించారు. ఇందులో కాకినాడ పార్లమెంట్, అలాగే జగ్గంపేట, అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం, రాజానగరం నియోజవర్గ పరిధిలో కంబాల శ్రీనివాసరావు ఒకరే 17 వేల 800 సభ్యత్వాలు చేయించడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. విద్య, వైద్య, వంటి మౌలిక సదుపాయాలు ప్రతి పేదవాడికి కూడా సమానంగా అందాలని మన భారతదేశం దేశంలోనే ఒక ఉన్నత స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ పని చేస్తుందన్నారు. అవే ఆశయాలతో కంబాల శ్రీనివాసరావు బీజేపీలోకి వచ్చి ఈ గోకవరం ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, రాబోయే కాలంలో ఆయన నాయకత్వంలో బీజేపీ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. అనంతరం రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ రోజు చాలా చారిత్రకమైన రోజు అని, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేటుకురి సూర్యనారాయణ రాజు ఇక్కడికి రావడం తాము చాలా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. చాలా మంది భారతీయ జనతా పార్టీ హిందువుల పార్టీ అనుకుంటున్నారని, అది చాలా తప్పన్నారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్, భారతీయులందరికీ సంబంధించిన పార్టీ అని అన్నారు. తాను మానవత్వానికి పెద్ద పీట వేసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని, ఈ సేవలకు గాను ప్రజల నుంచి ఎంతో ఆదరణ లభించిందన్నారు. బీజేపీ సభ్యత్వ సేకరణ చేస్తున్నాను అనగానే ప్రజల్లో తనకున్న ఆదరణ ద్వారా 17 రోజుల్లో నేటికీ 17 వేల 800 సభ్యత్వాలు చేయడం జరిగిందన్నారు. భారతీయ జనతా పార్టీని రాష్ట్రంలో అత్యంత శక్తిగా మార్చాలనే లక్ష్యంతో తాను పని చేస్తున్నానని తెలిపారు. తన సేవలను గుర్తించి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యనారాయణ రాజు ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.చేశారు. ఈ కార్యక్రమ లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వరాల బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా మంగరాజు, మండల అధ్యక్షులు సత్తి వెంకట రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఇనకోటి బాపన్న దొర, రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.